మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి | శుక్రవారం | 19-12-2025 | సంపుటి : 14 | సంచిక :193 | పేజీలు :8 | వెల : 3 రూ

RangaReddy | Friday | 19-12-2025 | Volume :14 | Issue:193 | Pages:8 | Cost : 3



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066




## కేసీఆర్ ను ఓడించే
# సీఎం అయ్యా



**హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) :** ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లు అయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్?ను ఆదరించారని సీఎం రేవంత్?రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. హైదంబా ద్ లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. విలేకరులు అడిగిన ప్రశ్నల కు ముఖ్యమంత్రి సమాధానమి చ్చారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 12,702 పైగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్? కార్యకర్తలందరికీ ధన్యవాదాలు చెప్పారు.

7,522 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, 820 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్? రెబల్? అభ్యర్థులు గెలిచారని వివరించారు. 62 శాతం సర్పంచ్? స్థానాలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందన్నారు. చాలా గ్రామాల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పని చేశాయని, సహకరించుకున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి 33 శాతం సీట్లను గెలుచుకున్నాయని పేర్కొన్నారు.

87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం : '94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్ 6 నియో జకవర్గాల్లో మెజార్టీ స్థానాలు సాధించింది. ముథోల్? నియోజకవర్గంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజకవర్గాల్లో ఆధిక్యం సాధించాం. రెండు ఉపఎన్నిక ల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించాం. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. సంక్షే మం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగి స్తున్నాం. ఈ ఎన్నికల్లో ఎలాంటి అధికారిక దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడలేదు. పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదంటున్నారు : స్పీకర్ నిర్ణయంపై బీఆర్ఎస్ నేతల మాటలు వారి అవగా హన రాహిత్యానికి నిదర్శనమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజ్యాంగంపై అవగాహ న లేనట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదని బీఆర్ఎస్ నేతలు అనటం హాస్యాస్పదమని అన్నారు. ప్రధాని మార్పు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు.

గాంధీ పేరును తొలగించడం దారుణం : ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించటం దారుణమని సీఎం రేవంత్?రెడ్డి ఆగ్రహించారు. కేంద్రంలోని బీజేపీ రాహుల్‌గాంధీపై కోపంతో రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. గాంధీ అనే పేరు ఎక్కడా కనిపించకూడదని కేంద్రంలోని బీజేపీ దురాలోచన అని విమర్శించారు. 2029 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు వస్తాయని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ 2/3 వంతు సీట్లు, బీఆర్ఎస్-బీజేపీకి కలిపి 1/3 వంతు సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య అవగాహన భవిష్యత్ పొత్తుకు ఇదే నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ప్రాజెక్టులపై అసెంబ్లీలో కేసీఆర్‌తో చర్చకు సిద్ధం : కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో ఉన్నప్పుడే ఓడించి అధికారంలోకి వచ్చామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గజ్వేల్? నియోజకవర్గంలో మెజార్టీ గ్రామపంచాయతీలు గెలిచామన్నారు. కేసీఆర్? క్రియాశీల రాజకీయాల్లో లేరని గజ్వేల్? ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని గజ్వేల్? నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారని చెప్పారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో కేసీఆర్?తో చర్చకు సిద్ధమని సవాల్? విసిరారు. కృష్ణా, గోదావరి జలాలపై పూర్తి వివరాలతో కేసీఆర్? అసెంబ్లీకి రావాలన్నారు. కృష్ణా జాల్లో 299 టీఎంసీలకే

2లో

### ఎమ్మెల్యేల ఫిరాయింపులపై పిటిషన్లు...
## నేడు సుప్రీంలో విచారణ!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో 10 మంది ఎమ్మెల్యేల ఫిరాయింపు ఆరోపణలపై సుప్రీంకోర్టు నేడు విచారించనుంది. బీఆర్ఎస్ బీ ఫారంతో, కారు గుర్తుపై గెలిచిన శాసనసభ్యులు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి పార్టీ ఫిరాయించారని, స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ సుప్రీంకోర్టులో జనవరి 15న స్పెషల్ లీవ్ పిటిషన్(సివిల్) దాఖలు చేశారు. అదేరోజు ఎమ్మెల్యేలు పరిగి శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలెయాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్ కుమార్‌లు పార్టీ ఫిరాయించారని కేటీఆర్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింత ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్ సుప్రీంలో రిట్ పిటిషన్(సివిల్) వేశారు. ఈ రెండు పిటిషన్లపై వాదనలు జరుగుతుండగానే మార్చి 18న బీజేపీ ఎమ్మెల్యే ఆలేటి మహేశ్వర్‌రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్(సివిల్) దాఖలు చేశారు. దానం నాగేందర్‌ని ప్రతివాదిగా చేర్చారు. ఆ పిటిషన్లు అన్నింటినీ కలిపి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం విచారించి వీలైనంత త్వరగా లేదంటే మూడు నెలలోపు నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ధర్మాసనం ఆదేశించింది. ఆ తర్వాత స్పీకర్ సుప్రీంకోర్టులో సమయం కోరగా, ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ క్రమంలో రోజువారీగా విచారించాలని, లేదంటే న్యూఇయర్ ఎక్కడ జరుపుకుంటారో స్పీకర్ తేల్చుకోవాలని అప్పటి సీజేఐ, జస్టిస్ బీఆర్ గవాయి తీవ్రంగా హెచ్చరించారు. డిసెంబర్ 19 లోపు 10 మంది ఎమ్మెల్యేలపై విచారణను ముగించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు ఎమ్మెల్యేలు అరికెపూడి

2లో

## ట్రంప్ సుంకాల వల్ల తీవ్ర నష్టం



అమెరికా అమలు చేస్తున్న భారత వ్యతిరేక టారిఫ్ విధానాల వల్ల దేశంలోని అనేక పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయని, అయినా కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా మౌనం పాటిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఉత్తర్?ప్రదేశ్‌లోని భదోహి కార్పెట్ నేయువారి దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, చిన్న పరిశ్రమలు, చిన్న వ్యాపారాలకు మళ్లీ బలం చేకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.

జర్మనీ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ గురువారం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. ఇందులో ఇటీవల పార్లమెంట్ హౌస్ సముదాయంలో భదోహి కార్పెట్ నేయువారితో తాను నిర్వహించిన భేటీకి సంబంధించిన దృశ్యాలు ఉన్నాయి. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను ముందే చెప్పాను. ట్రంప్ టారిఫ్‌లు భారత్‌లో ఆర్థిక తుఫాన్‌ను సృష్టిస్తాయని, కోట్లాది మందిపై ప్రభావం చూపుతాయని హెచ్చరించాను. కానీ ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఈ రోజు నా మాటలకు భదోహి కార్పెట్ నేయువారే సాక్ష్యంగా నిలుస్తున్నారు" అని రాహుల్ గాంధీ తన ఫేస్‌బుక్ పోస్టులో

2లో



### రూ. 25వేలు
## నజరానా

**డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) :** రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించి బాధితులను దవాఖానలకు తరలించి, ప్రాణాలను కాపాడేవారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అలాంటివారిని 'రాహ్ వీర్'(హీరో ఆఫ్ ది రోడ్)గా గుర్తించి రూ.25వేలు రివార్డు ఇస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. పోలీసులు, లీగల్ భయాలు లేకుండా బాధితులకు సాయం చేయాలని పిలుపునిచ్చారు. సకాలంలో సాయం అందిస్తే ఏటా దాదాపు 50వేల మందిని కాపాడవచ్చని చెప్పారు. బాధితులకు ఏడు రోజుల చికిత్సకు రూ.1.5 ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు.



### ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై
## చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు

**డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్)** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది జాతిపితను రెండోసారి హత్య చేయడమేనని ఆయన అభివర్ణించారు. యూపీఏ హయాంలో ప్రవేశపెట్టిన ఈ పథకం పేరును మార్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ లైవ్లీహుడ్ మిషన్ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది.ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన చిదంబరం ఇన్నాళ్లూ జవహ ర్‌లాల్ నెహ్రూను అప్రతిష్ఠపాలు చేసిన బీజేపీ ప్రభుత్వం, ఇప్పుడు మహాత్మా గాంధీని లక్ష్యంగా చేసుకుంది" అని ఆరోపించారు. 2004 బడ్జెట్‌లో ఈ పథకాన్ని తానే ప్రకటించానని గుర్తుచేశారు. "భారతీయుల జ్ఞాపకాల నుంచి గాంధీని చెరిపేయాలని వారు ప్రయత్నిస్తున్నారు. పిల్లలకు గాంధీ గురించి తెలియకూడదు, ప్రజలు ఆయన పేరును స్మరించుకోకూడదు అన్నదే వారి ఉద్దేశం" అని ఆయన విమర్శించారు.ఈ పథకం పేరు మార్పు ను కాంగ్రెస్ మొదటి నుం చి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మొదట ఈ పథకానికి 'పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకం' అని పేరు పెడతారని భావించినప్పటికీ, దానికి భిన్నంగా కొత్త పేరును ప్రతిపాదించ డంపై కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర విపక్షాలు కూడా మండిపడుతున్నాయి. ఇదే సమయంలో బిల్లులకు కేవలం హిందీ పేర్లు పెట్ట డంపైనా చిదంబరం స్పంది ంచారు. వలసవాద ఛాయలను తొలగించే ందు కే హిందీని వాడుతు న్నామన్న ప్రభుత్వ వాదనను ఆయన తోసిపుచ్చారు. "భారత రాజ్యాంగమే ఆంగ్లంలో ఉంది. హిందీ, ఇంగ్లీష్ రెండూ అధికారి క భాష లు గా ఉంటాయని రాజ్యాంగం హామీ ఇస్తోంది" అని ఆయన గుర్తుచేశారు.

## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు పై మరో సిట్



**హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) :** ఫోన్ ట్యాపింగ్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకు ంది. ఈ కేసులో ఇప్పటికే సిట్ దర్యాప్తు కొనసాగిస్తుండగా.. తాజాగా హైదరాబా ద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ నేతృత్వం లో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. కేసు దర్యాప్తును వేగవంతం చేయడానికి సీనియర్ పోలీసు అధికారుల తో బృందాన్ని ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సిద్దిపేట సీపీ ఎస్.ఎం. విజయ్ కుమార్, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, మహేశ్వరం డీసీపీ కె.నారాయ ణరెడ్డి, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ ఎం.రవీందర్ రెడ్డి, రాజేం ద్రనగర్ ఏడీసీపీ కేఎస్ రావు, జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరి(దర్యాప్తు అధికారి), నాగేం దర్ రావు (హెచ్‌ఎంఆర్ఎల్), సీహెచ్ శ్రీధర్ (టీజీన్యాబ్) ను నియమించారు. ట్యాపింగ్ కేసు దర్యాప్తును నెలరోజుల వ్యవధిలో పూర్తిచేయాలని నిర్దేశించారు. ఈ కేసులో భిన్న కోణాలు బయటకు వస్తున్న నేపథ్యంలో ఒక్కొక్కరికి ఒక్కో కీలక అంశానికి సంబంధించిన బాధ్యతలను అప్పగించారు. దీంతో ట్యాపింగ్‌కు సంబంధించి రాజకీయ ఆరోపణలు ఎదు ర్కొంటు న్నవారికి, ఆదేశాలు ఇచ్చిన వారి కి, ఆదేశాలు తీసుకుని అమలు చేసినవా రికి మధ్య సంబంధాన్ని తేల్చాలని ప్రభు త్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు స్పష్టమవుతోంది.

## కుర్చీ పోతుందని రేవంత్‌కు భయం!



**హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) :** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ఫలితాలతో సీఎం రేవంత్‌రెడ్డికి అసహనం పెరిగిపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెసపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనంగా పంచాయతీ ఫలితాలు రావడంతో రేవంత్ చాలా చిరాగ్గా ఉన్నారని ఆరోపించారు. తమ పతనం తప్పదన్న విషయం అర్థమై ఆగమాగం అవుతున్నారన్నారు. త్వరలోనే తన కుర్చీ ఊడుతుందని, దోపిడీ ఆగిపోతుందని రేవంత్‌రెడ్డి భయపడుతున్నారని.. అందుకే మీడియా ముందు అడ్డగోలుగా వాగారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేకనే ఆయన అవాకులు, చెవాకులు పేలుతున్నారని ధ్వజమెత్తారు. తనకు, కేటీఆర్‌కు మధ్య విభేదాలు సృష్టించాలని, తద్వారా

2లో

## గ్రూప్-3 ఫలితాలు విడుదల



**హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ గ్రూప్ 3 ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేసింది. 1370 పోస్టులకు అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. 2024 డిసెంబరు 17, 18 తేదీల్లో గ్రూప్?-3 పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.67లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. గతంలో జనరల్ ర్యాంకింగ్స్, మెరిట్ జాబితాలను విడుదల చేసిన అధికారులు.. వెబ్ ఆప్షన్లు నమోదు ప్రకియను చేపట్టారు. అనంతరం అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ జరిగింది. తాజాగా ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను విడుదల చేసి వెబ్‌సైట్‌లో ఉంచింది టీజీపీఎస్సీ.

### ఎమ్మెల్యేల ఫిరాయింపులపై పిటిషన్లు...

# నేడు సుప్రీంలో విచారణ!

గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్ గౌడ్‌లపై వచ్చిన ఫిరాయింపు ఆరోపణల్లో వాస్తవం లేదని చెబుతూ ఆ ఐదు పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. మరో ఐదుగురికి సంబంధించిన అంశం పెండింగ్‌లోనే ఉంది. ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్ స్పీకర్ నోటీసులకు సమాధానమే ఇవ్వలేదు. కడియం శ్రీహరి మాత్రం బుధవారమే తాను బీఆర్‌ఎస్ పార్టీలోనే ఉన్నానని వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో ఫిరాయింపు వ్యవహారంపై శుక్రవారం జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించనుంది. ఐదుగురు ఎమ్మెల్యేల పిటిషన్లపై విచారణ ముగిసిందని, మరో ఐదుగురి పిటిషన్లపై విచారించేందుకు మరికొంత సమయం కావాలని సుప్రీంకోర్టును స్పీకర్ కోరే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికలు సహా ఇతర కారణాల వల్ల ఆలస్యమైందని నివేదించే అవకాశముంది. గతంలోనే ఇదే చివరి అవకాశమని చెప్పిన సుప్రీంకోర్టు ఈ సారి ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. గతంలో తీవ్రంగా హెచ్చరించిన సీజేఐ గవాయి పదవీ విరమణ చేశారు.

# కేసీఆర్ ని ఓడించే సీఎం అయ్యా

ఒప్పుకుని సంతకం పెట్టిందెవరో ప్రజలకు తెలుసు అని అన్నారు. కృష్ణా బేసిన్?లో ఒక్క ప్రాజెక్టుకూ కేసీఆర్? అనుమతులు సాధించలేదన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అసెంబ్లీలో చర్చిస్తాం : మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఎన్నికలపైనా త్వరలో నిర్ణయం. అసెంబ్లీలో ప్రతిపక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రిజర్వేషన్ల అంశాన్ని కూడా సభలో చర్చించి ముందుకెళ్తాం. కేటీఆర్? కాంగ్రెస్? గురించి కాకుండా హరీశ్?రావు గురించి ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. హరీశ్?రావు తన వెనకాల తవ్వుతున్నారని కేటీఆర్? ఆలోచిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్? వర్కింగ్? ప్రెసిడెంట్? అయ్యాక అన్ని ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. కేటీఆర్?ను తప్పించాలని హరీశ్?రావు వర్గం ఇప్పటికే ప్రచారం చేస్తోందన్నారు. కేటీఆర్? నాయకత్వాన్ని మార్చాలని హరీశ్?రావు ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. హరీశ్?రావు ప్రయత్నాన్ని తిప్పి కొట్టేందుకే కేటీఆర్? పర్యటనలు చేస్తున్నారని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు.

ఈ ఫలితాలనే చూసే అద్భుతం అనుకుంటున్నారు. చాలా సంతోషం ఈ అద్భుతాలే 2029లోనూ కూడా రిపీట్? అవుతాయి. 2/3 వంతుల మెజార్టీతో మళ్లీ కాంగ్రెస్? అధికారంలోకి వస్తుంది. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్?ను లేఖ రాయమనండి. మూడో, నాలుగో రోజుల్లో కృష్ణా, గోదావరి నదుల జలాలకు సంబంధించి ఎవరు ఏం చేశారో కూలంకశంగా చర్చ చేద్దాం. పదేళ్ల వారి అన్యాయాన్ని, మాకు 299 టీఎంసీల నీళ్లు చాలు అని చెప్పి సంతకం చేసిన విషయాన్ని చర్చించేందుకు సిద్ధం. తెలంగాణకు కావాల్సిన ప్రాజెక్టులను సాధించలేదు.” – రేవంత్?రెడ్డి, ముఖ్యమంత్రి

# ట్రంప్ సుంకాల వల్ల తీవ్ర నష్టం

హిందీలో పేర్కొన్నారు.

పార్లమెంట్ సమావేశాల సమయంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో రాహుల్ గాంధీ తరచూ సమావేశమవుతుంటారు. ఈ సమావేశాలను ఆయన జన్ సంసద్?గా? అభివర్ణిస్తుంటారు. ఇదే క్రమంలో భదోహి కార్పెట్ నేయువారితో కూడా ఆయన చర్చించారు. ఈ భేటీలో నేయువారు స్వయంగా చేతితో తయారు చేసిన అందమైన కార్పెట్‌ను రాహుల్ గాంధీకి బహూకరించారు. “వారు ఇచ్చిన కార్పెట్‌లో వారి నైపుణ్యం, కష్టం, శతాబ్దాల నాటి సంప్రదాయ కళ స్పష్టంగా కనిపించింది. ఒకప్పుడు కార్పెట్ సిటీగా పేరొందిన భదోహి నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు” అని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికా అమలు చేస్తున్న యాంటీ ఇండియా టారిఫ్ విధానాల వల్ల భారత్‌లోని అనేక రంగాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, భదోహి కార్పెట్ పరిశ్రమ అయితే దాదాపు నాశనానికి చేరుకుందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ పరిస్థితి నుంచి పరిశ్రమను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

# కుర్చీ పోతుందని రేవంత్‌కు భయం!

బీఆర్‌ఎసను బలహీనపరచాలని చూస్తున్నారని ఆరోపించారు. అందుకోసం చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని.. ఆయన కుట్రలు, కుతంత్రాలు ఫలించవని పేర్కొన్నారు. ‘ఎన్నోసార్లు చెప్పా. మళ్లీ చెబుతున్నా. రేవంత్‌రెడ్డీ రాసిపెట్టుకో. ఎప్పటికైనా నా గుండెల్లో ఉండేది కేసీఆరే. నా చేతిలో ఉండేది గులాబీ జెండానే . నీ దాష్టీకాలు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా నేను, కేటీఆర్ కలిసి మరింత సమర్థంగా పోరాడతాం’ అని హరీశ్ చెప్పారు. ఉద్యమకాలం నుంచి తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్న కాంగ్రెసను గద్దె దించడమే తమ లక్ష్యమని తెలిపారు. చిల్లర రాజకీయాలు మానుకొని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని రేవంత్‌రెడ్డికి సూచించారు. లేకపోతే అసమర్థ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. ప్రజలకు కష్టాలను తెచ్చిందని చెప్పారు. మెదక్ జిల్లా రైతులు యాసంగి పంట వేయాలా? వద్దా? అనే దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో రైతులు బోర్లు వేయలేదని, కాంగ్రెస్ వచ్చాక బోర్లు వేస్తూ అప్పుల పాలవుతున్నారని ఆరోపించారు.

# కడియం శ్రీహరిపై మండిపడ్డ తాటికొండ రాజయ్య



బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన నోటీసులకు కడియం చరిత్రహీనుడిలా వివరణ ఇచ్చారని మండిపడ్డారు. ఈరోజు వరంగల్‌లో మీడియాతో మాట్లాడిన రాజయ్య... కడియం శ్రీహరి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.”అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నానని చెప్పి, ఇప్పుడు బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం సిగ్గుచేటు. ఏమాత్రం నైతిక విలువలున్నా కడియం శ్రీహరి వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. బీఆర్‌ఎస్ పార్టీకి చేసిన ద్రోహానికి ముందుగా క్షమాపణ చెప్పాలి” అని రాజయ్య డిమాండ్ చేశారు. రాజీనామా చేయని పక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ప్రతి వీధిలో ఆయన దిష్టిబొమ్మలు వేలాడదీస్తామని హెచ్చరించారు.

# గ్రామాలలో అభివృద్ధి లేక కాంగ్రెస్ పార్టీని ఓడించారు

### కాంగ్రెస్ పార్టీ పై మండిపడ్డ జిల్లా సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాం రెడ్డి

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచులు భారీ మెజార్టీతో గెలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దేవరుప్పుల మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని అభివృద్ధి చేశారని. ఇవాళ అభివృద్ధి చూసి గ్రామ ప్రజలు సర్పంచులకు ఓట్లు వేసి గెలిపించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఎమ్మెల్యే గ్రామాలపై దృష్టి పెట్టాలని గ్రామాలు అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యే మీ కాంగ్రెస్ పార్టీ నాయకులే వ్యతిరేకిస్తున్నారని ఒకసారి ఆలోచించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయింది ఏ రోజు ఒక్కరోజైనా కనీసం గ్రామాలలో తట్టెడు మట్టి పోశారా అందుకనే మిమ్మల్ని గ్రామ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టండి అంతేగాని మాజీ మంత్రి దయాకర్ రావు పై విమర్శలు చేస్తే మీకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరిస్తున్నాం ఎమ్మెల్యే ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేయాలని అంతేగాని కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అన్నారు. దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకి 12,887 ఓట్లు పోలవ్వగా అదే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకు 16,749 ఓట్లు వచ్చాయని అధికార పార్టీ కంటే 3862 ఓట్లు ఎక్కువ రావడం జరిగిందని మేజర్ గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటిందని అన్నారు. జరగబోయే



ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వంగ అర్జున్, రామ్ సింగ్ ,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కూతాటి నరసింహులు, బానోతు రాజన్న ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ‘పొగాకు రహిత యువత 3.0’ అవగాహనా సదస్సు







**ఉప్పల్, డిసెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, రసాయనశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. జాతీయ పోషకాహార సంస్థ ( ఎన్ ఐ ఎన్) విస్తరణ, శిక్షణా విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు డా. ఎస్. శంకర్ నాయక్, డా. పగిడోజు శ్రీను, శశికుమార్, కుమారి శిరీష తదితరులు విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సమాజంపై దాని ప్రతికూల ప్రభావాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథి డా. ఎస్. శంకర్ మాట్లాడుతూ “పొగతాగడం గుండెనొప్పి, సంతానలేమి, పిసిఓడీ, ఊబకాయం, బాల వృద్ధాప్యం వంటి జీవనశైలి వ్యాధులకు మూలం. యువతా, మీరు మీ జీవితాన్ని పొగచూరనివ్వద్దు%ఔ%” అని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్, విద్యా సమన్వయకర్త శ్రీమతి కె. గీత తదితరులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాల్గొన్నారు.సదస్సు అనంతరం పోస్టర్లు, చిత్రాల ప్రదర్శన, క్విజ్ పోటీ, వ్యాసరచన పోటీ నిర్వహించబడింది.విజేతలకు ప్రతిభామూర్తులకు, ఉత్సహంగా పాల్గొన్న వాలంటీర్లకి టీ-షర్ట్స్ బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి, పొగాకు ఉత్పత్తుల




వినియోగ నిరోధం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై స్పష్టమైన సందేశం వాలంటీర్లు, విద్యార్థులకు చేరింది.

# చిల్కానగర్ డివిజన్లోని అన్ని పార్కులకు మహర్దశ : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, డిసెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి డివిజన్లోని బ్యాంక్ కాలనీ పార్క్, బాలాజీ ఎన్క్లేవ్ పార్క్, నార్త్ కళ్యాణ్ పురి పార్క్, బాలాజీ ఎన్క్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్, కళ్యాణ్ పురి పార్కుల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రతి పార్కులో మంజూరైన పనులను కాంట్రాక్టర్లతో నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యే విధంగా నిరంతర పర్యవేక్షణలో పనులు త్వరతగతిన పూర్తి అయ్యేవిధంగా , నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అన్నీ చర్యలు చేపట్టాలని వారిని ఆదేశించడం జరిగింది.

పార్కులకు వచ్చే డివిజన్ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని పార్కులలో నూతన టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని వాటికి నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ మేనేజర్ చారి, సూపర్వైజర్ బాలు సూపర్వైజర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలకృష్ణ గౌడ్, బంటి గౌడ్, కాలనీ సభ్యులు, ఓంకార్ సింగ్ రమణ, శివారెడ్డి,గఫూర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జి పి ఎల్ (గబ్బర్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్.





**కూకట్పల్లి(నమస్తే హైదరాబాద్):** గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ (లోధా అపార్ట్మెంట్) ప్రక్కన ఉన్న జిహెచ్‌ఎంసి గ్రౌండ్ లో గబ్బర్ స్పోర్ట్స్ శేషుబాబు, తుంగల నాయుడు, విష్ణు తేజ,శంకర్ , శ్రీకాంత్ మరియు విన్నకోట వారి ఆహ్వానం మేరకు, (జి పి ఎల్) గబ్బర్ ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు జెఎన్‌టియు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ ఐ) మౌనికారెడ్డి మరియు నందకుమార్ పాల్గొన్నారు.క్రికెట్ టోర్నమెంట్ ను ప్రేమకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు వారికి పూలగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించే ఇలాంటి టోర్నమెంట్లు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చే మార్గమని అన్నారు. అలాగే కాలనీ స్థాయిలో నిర్వహించే ఇటువంటి జిపిఎల్ క్రీడా కార్యక్రమాలు, మరికొన్ని సంస్థలు వివిధ క్రీడలను నిర్వహిస్తూ సమాజంలో స్నేహభావం, సామాజిక బాధ్యతను పెంపొందించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, బండిరెడ్డి గోపి, పి. గోపి, క్రీడాభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** చిలుకా నగర్ డివిజన్ గణేష్ నగర్ లో సాయి సుచరిత్ర ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగాకార్పొరేటర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కటాక్షం అందరి మీద వుండాలని ఉప్పల్ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన దేవునూర్ నూతన సర్పంచ్ హింగే రవి





**ధర్మసాగర్ నవంబర్ 16 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో ఇటీవలే రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన హింగే రవీందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఏడు ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన తర్వాత మర్యాదపూర్వకంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని కలవడం జరిగింది అనంతరం హింగే రవీందర్ మాట్లాడుతూ దేవనూరు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి నూతన సర్పంచ్ హింగే రవీందర్ నీ శాలువాతో అభినందించారు మీకు ఎలాంటి మద్దతు కావాలన్నా మా వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు అలాగే ఉప సర్పంచ్ రాంపాక రాజు ఈ అవకాశాన్నిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవనూరు ముఖ్య నాయకులు మరియు వార్డు మెంబర్లు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం:మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, డిసెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):**

సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు లక్ష్మి కి రూ.26 వేలు,

సహినా సుల్తానా కి రూ 57వేలు,నరసింహ: ?25 వేలు,సక్కుబాయి తరణి కి రూ.41 వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం సీనియర్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి , ఆగం రెడ్డి , ఈగ ఆంజనేయులు ముదిరాజ్,రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి. రఫిక్, హెచ్ఆర్ మోహన్ , బజార్ నవీన్ గౌడ్, బుల్లెట్ అశోక్,అఫ్జల్, వహీద్ నాయకులు పాల్గొన్నారు



# నల్లకుంట తండా గ్రామ సర్పంచ్ గా మహేందర్ నాయక్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం నల్లకుంట తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ మహేందర్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నల్లకుంట తండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రజల తోనే ఉంటానని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలోని పని చేస్తానని నల్లకుంట తండా గ్రామపంచాయతీ రూప రేఖలు మారుస్తానని తెలిపారు. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన ముందు ఉంటానని సర్పంచ్ మహేందర్ నాయక్ తెలిపారు. నాకు సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గొల్లపల్లి, కామరెడ్డి గూడెం సర్పంచులుగా ఉద్యమకారులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం మలిదశ తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ కోసం ఎంతో పోరాటం చేసి పోలీస్ లాఠీ దెబ్బలతో కేసులకు భయపడకుండా జై తెలంగాణ అంటూ ఎదురు తిరిగి నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ మార్మోగించిన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యమకారులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సర్పంచులకు అవకాశం కల్పించారు. గొల్లపెల్లి ఉద్యమకారులు గ్రామ సర్పంచ్ తీగల పరశురాములు ,కామారెడ్డి గూడెం ఉద్యమకారుడు గ్రామ సర్పంచ్ చింత రవి గెలుపొందారు. సర్పంచ్ ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పిఎసిఎస్ కొత్త జలంధర్ రెడ్డి ,కూతాటి నరసింహులు ,మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డి.సి.సి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ లను వేధిస్తున్నందుకు గాను సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసులను కోర్టు తప్పు పట్టినందుకు గాను నిరసన తెలిపిన బండి రమేష్. గురువారం గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ,
టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ లతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. మరియు ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తో పాటు పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కడవెండి ఉపసర్పంచ్ గా నక్క రేణుక కొమరయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాష్పాక రాములు బుధవారం ఘన విజయం సాధించారు. వార్డ్ నెంబర్లు ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ నక్క రేణుక కొమురయ్య ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నక్క రేణుక మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో సర్పంచ్ బాష్పాక రాములు తో కలిసి కడవెండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. నాకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు, ప్రతి ఒక్కరికి,పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా కొంతం కొమురమ్మ ఎన్నిక



**ధర్మసాగర్ / డిసెంబర్ 18 (నమస్తే హైదరాబాద్):**రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మసాగర్ గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నికను ప్రత్యేక సమావేశం ద్వారా నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్‌తో పాటు మొత్తం 14 మంది వార్డు సభ్యులు హాజరయ్యారు.ఉప సర్పంచ్ పదవికి 11వ వార్డు సభ్యురాలు కొంతం కొమురమ్మ, 1వ వార్డు సభ్యుడు మేకల సాంబరాజు పోటీ పడ్డారు. 13వ వార్డు సభ్యుడు గంగారపు శ్యామ్ కొంతం కొమురమ్మను ఉప సర్పంచ్‌గా ప్రతిపాదించగా, 8 మంది వార్డు సభ్యులు మరియు సర్పంచ్ చేతులు ఎత్తి మద్దతు తెలిపారు.అదేవిధంగా మేకల సాంబరాజును 9వ వార్డు సభ్యుడు బెల్లం ప్రేమ్ కుమార్ ప్రతిపాదించగా, 6 మంది వార్డు సభ్యులు మద్దతు ప్రకటించారు. మొత్తం ఓట్ల లెక్కింపులో కొంతం కొమురమ్మకు 9 ఓట్లు రావడంతో ఆమె ఉప సర్పంచ్‌గా ఎన్నికైనట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధికారికంగా ప్రకటించారు.

## టిడిపి బలోపేతానికి కృషి చేయాలి.. కుప్పం ఇంచార్జి కంచర్ల శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్ :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధనలో తాము కూడా భాగస్వాములు కావాలని శాంతిపురం మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి బుధవారం నాడు తెలుగుదేశం పార్టీలోకి 225 కుటుంబాలు చేరడం పార్టీకి శాంతిపురం లో మరింత బలాన్ని చేకూర్చింది. తెలుగుదేశం పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ వంతు కృషిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరని అలాంటి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పార్టీ సూచనలను అనుసరించి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధిని వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు..కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్. ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి %ఁ% పీకే ఎం యు డి ఎ చైర్మన్ డా. సురేష్ బాబు , శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ , రాష్ట్ర డైరెక్టర్స్ క్లస్టర్ ఇంఛార్జీలు %ఁ% యూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు.అనంతరం

5లో

# న్యూ రాంనగర్ కాలనీలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించిన విద్యుత్ శాఖ అధికారులు





**ఉప్పల్, డిసెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్ ):** విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం సీ.ఈ.మేడ్చల్ కామేష్, హబ్సిగూడ ఎస్ ఈ. వెంకన్న, హబ్సిగూడ డి. ఈ. సుబ్బారావు, ఉప్పల్ ఏడిఈ రవీందర్, చిలుకా నగర్ ఏ. ఈ. వినయ్ కుమార్ రెడ్డి న్యూ రామ్ నగర్ కాలనీలో పర్యటించడం జరిగింది. కాలనీ వాసులతో కలిసి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించడం జరిగింది. రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు అంబటి జగదీష్ కాలనీ సమస్యలను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కరించాలని వారికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ప్రజా బాటలో పాల్గొన్న విద్యుత్ శాఖ అధికారులను ఘనంగా సత్కరించారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'పొగాకు రహిత యువత 3.0' అవగాహనా సదస్సు







**ఉప్పల్, డిసెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, రసాయనశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. జాతీయ పోషకాహార సంస్థ ( ఎన్ ఐ ఎన్) విస్తరణ, శిక్షణా విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు డా. ఎస్. శంకర్ నాయక్, డా. పగిడోజు శ్రీను, శశికుమార్, కుమారి శిరీష తదితరులు విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సమాజంపై దాని ప్రతికూల ప్రభావాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథి డా. ఎస్. శంకర్ మాట్లాడుతూ "పొగతాగడం గుండెనొప్పి, సంతానలేమి, పిసిఓడీ, ఊబకాయం, బాల వృద్ధాప్యం వంటి జీవనశైలి వ్యాధులకు మూలం. యువతా, మీరు మీ జీవితాన్ని పొగచూరనివ్వద్దు%ొ%" అని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్, విద్యా సమన్వయకర్త శ్రీమతి కె. గీత తదితరులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాల్గొన్నారు.సదస్సు అనంతరం పోస్టర్లు, చిత్రాల ప్రదర్శన, క్విజ్ పోటీ, వ్యాసరచన పోటీ నిర్వహించబడింది.విజేతలకు ప్రతిభామూర్తులకు, ఉత్సహంగా పాల్గొన్న వాలంటీర్లకి టీ-షర్ట్స్ బహుమతులుగా అందజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి, పొగాకు ఉత్పత్తుల వినియోగ నిరోధం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై స్పష్టమైన సందేశం వాలంటీర్లు, విద్యార్థులకు చేరింది.

# నాచారం డివిజన్లో రూ 71 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు:

*-కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి*






**ఉప్పల్, డిసెంబర్ 18 ( నమస్తే హైదరాబాద్):** నాచారంలో రూ.71 లక్షల రూపాయల చేపట్టే వ్యయంతో నిర్మించే సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.నాచారం డివిజన్ భవాని నగర్ లో 40 లక్షల రూపాయలతో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణానికి,నాచారం ఓల్డ్ విలేజ్లో 8 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు, ఎర్రకుంటలోని ఎల్బీఎస్ కమ్యూనిటీ హాల్ రోడ్డు లో 23 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు కార్పొరేటర్ స్థానిక ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేవలం రెండు నెలల కాలంలోనే నాచారంకి సుమారు 9 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. అలాగే నాచారం రైతు బజార్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో నాచారం డివిజన్లోని పేద మధ్యతరగతి ప్రజలు చిన్నచిన్న శుభకార్యాలు చేసుకోవడానికి వీలుండేలా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను తొందర్లోనే నిర్మించనున్నామని తెలియజేశారు. మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, నాచారం డివిజన్ బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాచారం ఓల్డ్ విలేజ్ గ్రామ పెద్దలు అలాగే నాచారం సీనియర్ సిటిజన్స్, ఎర్రకుంట బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వైఎస్ జగన్‌కు మంత్రి సత్యకుమార్ సవాల్

**నమస్తే హైదరాబాద్ :** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ధైర్యముంటే తనను జైలుకు పంపాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సవాల్ విసిరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల విషయంలో జగన్ చేస్తున్న విమర్శలపై ఆయన మండిపడ్డారు. పీపీపీ మోడల్ విధానాన్ని ప్రధాని మోడీ తీసుకొచ్చారని, మరి ఆయన్ను కూడా జైలుకు పంపుతారా అని సత్యకుమార్ ప్రశ్నించారు. జగన్ మానసిక స్థితి సరిగా లేకపోవడం వల్లే ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారని ఆయన విమర్శించారు.



# సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులని కలెక్టర్లు స్వయంగా తెలుసుకోవాలి



**నమస్తే హైదరాబాద్ :** సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి హాని జరిగినా సంబంధిత అధికారులను ముందుగా సస్పెండ్ చేసి, ఆ తర్వాతే మిగతా విషయాలు మాట్లాడతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా హెచ్చరించారు. అమరావతిలో మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్లు స్వయంగా సంక్షేమ హాస్టళ్లలో నిద్ర చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యార్థుల బాగోగులు ప్రత్యక్షంగా తెలుసుకోవాలని, వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత వంటి సమస్యలను గుర్తించాలన్నారు. 7 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు యోగా, ధ్యానం వంటివి ప్రవేశపెట్టాలని, పాఠశాలల్లో క్రీడలను తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పును సమర్థించిన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు



**నమస్తే హైదరాబాద్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త చట్టాన్ని టీడీపీ సమర్థించింది. మారిన ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా ఈ మార్పులు అవసరమని స్పష్టం చేసింది. గురువారం లోక్‌సభలో 'వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ బిల్లు–2025'పై జరిగిన చర్చలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడారు.గ్రామీణ ఉపాధి పథకాలు 1969 నుంచి అనేక రూపాల్లో ఉన్నాయని, 2005లో వచ్చిన %వీ+చీ=జు+ూ% వాటికి కొనసాగింపు మాత్రమేనని ఆయన గుర్తుచేశారు. గడిచిన 15 ఏళ్లలో ప్రజల ఆకాంక్షలు, ఆర్థిక వ్యవస్థలో మార్పులు వచ్చాయి. పేదరికం 2011–12లో 25 శాతం ఉండగా, 2023–24 నాటికి 4.8 శాతానికి తగ్గింది. కాబట్టి, మెరుగైన ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పథకాలను సంస్కరించడం తప్పనిసరి" అని ఆయన అన్నారు.పాత పథకంలో అనేక లోపాలు, నిధుల దుర్వినియోగం జరుగుతున్నాయని క్షేత్రస్థాయి నుంచి నివేదికలు వచ్చాయని శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. చాలా రాష్ట్రాల్లో పనులు జరగకుండానే వేతనాలు చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వ దర్యాప్తులో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులు సరైనవని, సకాలంలో తీసుకున్న నిర్ణయమని అభిప్రాయపడ్డారు.కొత్త పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఆయన ఐదు కీలక సూచనలు చేశారు. అక్రమాలను నిరోధించడానికి చట్టపరమైన నిబంధనలను కఠినతరం చేయాలని, సాంకేతిక సహాయకుల సంఖ్యను పెంచాలని, వేతనాల సవరణను ద్రవ్యోల్బణానికి అనుగుణంగా చేపట్టాలని కోరారు. వ్యక్తిగత ఆస్తుల కల్పన కంటే సామూహిక ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి రాష్ట్రంలో స్వతంత్ర సోషల్ ఆడిట్ యూనిట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను కూడా ఈ సంస్కరణల అమలులో పరిగణనలోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి..



**నమస్తే హైదరాబాద్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 21 న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో లింగసముద్రం మండల పరిధిలోని అందరూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పల్స్ పోలియో కార్యక్రమం జరుగు 21వ తేదీ బూత్ యాక్టివిటీ లో భాగంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పల్స్ పోలియో బూత్ ఏర్పాటుచేసిన ప్రదేశంలో ఉండాలని ఆదేశించారు. మొదటి రోజు 95% పిల్లలకి పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు రెండు చుక్కలను చేస్తారని పేర్కొన్నారు. 21వ తేదీ చుక్కలను పొందని పిల్లలందరికీ 22, 23వ తేదీల్లో ప్రతి గృహమును సందర్శించి పోలియో చుక్కలను చేయాలని చెప్పారు. లింగసముద్రం మండల పరిధిలో 31 బూతులు ద్వారా ఒక మొబైల్ బూతు ద్వారా ఒక ట్రాన్సిట్ బూతు ద్వారా మొత్తం 3014 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేయుటకు మూడు రూట్స్ ద్వారా పోలియో చుక్కలను చేయటకు సిద్ధం చేశామని చెప్పారు .

# ఆదాయశాఖల్లో దూకుడు

**భూ సమస్యల విషయంలో ప్రజల అసంతృప్తి**
**కౌశలం' నైపుణ్య పరీక్షల విషయంలో వెనుకబాటు**
**రెండోరోజు కలెక్టర్ల సదస్సులో వెల్లడైన కీలక అంశాలు**




**నమస్తే హైదరాబాద్ :** శ్రీకాకుళం, డిసెంబరు 18: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో రెండోరోజు వెల్లడైన గణాంకాలు జిల్లాకు సంబంధించి స్పష్టమైన రెండు ముఖచిత్రాలను చూపిస్తున్నాయి. ఆదాయాన్ని తెచ్చే శాఖల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో మెరిసిపోతుంటే.. ప్రజలకు నేరుగా సంబంధించిన భూ సమస్యలు, పన్నుల వసూలు, గ్రామీణ సర్వేలు, నైపుణ్య పరీక్షల హాజరులో మాత్రం వెనుకడగు స్పష్టంగా కనిపిస్తోంది. విజయవాడలో నిర్వహించిన ఈ సదస్సులో జిల్లా నుంచి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రతి ఒక్క విషయాన్ని సమీక్షించారు. సమీక్ష నివేదిక ప్రకారం గనులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల విభాగాల్లో జిల్లా ముందంజలో నిలిచింది. గనులు, భూగర్భ శాఖలో ఈ ఆర్థిక సంవత్సరంలో నవంబరు నాటికి రూ.99 కోట్ల లక్ష్యానికి గాను రూ.142 కోట్లు వసూలు చేసి 143 శాతం సాధన నమోదు చేసింది. రాష్ట్ర గనుల ఆదాయంలో జిల్లాకు 6.1 శాతం వాటా దక్కడం విశేషం. రిజిస్ట్రేషన్లు స్టాంపులు విభాగంలో ఈ ఏడాది ఏప్రిల్–నవంబరు మధ్య రూ.144.78కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాదితో పోలిస్తే 20.55 శాతం వృద్ధి నమోదైంది. రవాణా శాఖ ఆదాయం పరంగా పెద్దది కాకపోయినా "హై గ్రోత్" జిల్లాల జాబితాలో చోటు దక్కించుకుంది. జీఎస్టీ వసూళ్లు కూడా జిల్లాకు ఊపునిచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో నవంబరు నాటికి రూ.186.62 కోట్లు వసూలు చేసి 7.77 శాతం వృద్ధి సాధించింది.

ఉచిత ఇసుక విధానంపై ప్రజల అసంతృప్తి అక్టోబరులో 68 శాతం ఉండగా.. డిసెంబరు నాటికి 78 శాతానికి పెరిగింది. మైనర్ మినరల్స్ అనుమతుల విషయంలో 130 దరఖాస్తులకు గాను 72(55 శాతం) పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం నిలిచిపోతోంది.

**భూ సమస్యలపై అసంతృప్తి**

ఆదాయంలో మెరుపులు ఉన్నా.. భూ సమస్యల పరిష్కారంలో జిల్లా తీవ్ర ఒత్తిడిలో ఉంది. భూ వర్గీకరణ మార్పుల అర్జీల్లో రాష్ట్రంలో మూడో స్థానం. మొత్తం 7,294 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. జాయింట్ ఎల్‌పీఎం పిటిషన్లలో జిల్లా రెండో స్థానం. ఏకంగా 25,415 దరఖాస్తులు వచ్చాయి. పీజీఆర్ఎస్ (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే ప్రజావినతుల పరిష్కారంలో గడువు మించిపోవడం ఆందోళన కలిగిస్తోంది. దాదాపు 3.45శాతం కేసులు ఎస్ఎల్ఏ దాటి పరిష్కారమవుతున్నాయి. భూ సమస్యలే జిల్లాలో ప్రజల అసంతృప్తికి ప్రధాన కారణంగా మారుతున్నాయని గణాంకాలు సూచిస్తున్నాయి.

**ఉపాధి ఉంది... హాజరు లేదు...**

ఉద్యోగ కల్పనలో సంఖ్యలు ఆశాజనకంగా ఉన్నా యువత భాగస్వామ్యంలో లోటు స్పష్టంగా కనిపిస్తోంది. జాబ్‌మేళాలు ద్వారా లక్ష్యాన్ని 100 శాతం పూర్తిచేసి 5,620 మందికి ఉద్యోగాలు కల్పించారు. ఒక్కో నియోజకవర్గానికి సగటున 703 ఉద్యోగాలు రావడం విశేషం. పరిశ్రమల స్థాపన ద్వారా జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 9,140 మందికి ఉపాధి లభించింది. మరో 8 కొత్త కంపెనీలతో రూ.62కోట్ల పెట్టుబడి.. 3,600 ఉద్యోగాల అంచనా ఉంది. కానీ 'కౌశలం' నైపుణ్య పరీక్షల విషయంలో జిల్లా వెనుకబడింది. 22,798 మందికి స్లాట్లు ఇచ్చినా కేవలం 3,479 మంది(15 శాతం) మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రంలోనే అతి తక్కువ హాజరు శాతాల్లో ఇది ఒకటి.

**పట్టణ–గ్రామీణాభివృద్ధిలో నెమ్మదింపు..**

మునిసిపల్ ఆస్తి పన్నులు డిసెంబరు నాటికి లక్ష్యంలో కేవలం 48.88శాతం (రూ.22.11కోట్లు) మాత్రమే వసూలయ్యాయి. పంచాయతీ పన్నులు స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా 17 శాతం (రూ. 5.46 కోట్లు) మాత్రమే సాధించి జిల్లా రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచింది. స్వామిత్వ సర్వే 500 గ్రామాలకు గాను 244 గ్రామాల్లో (48.8 శాతం) మాత్రమే పూర్తయింది. ఈ విషయంలో జిల్లా రాష్ట్రంలో బాటమ్–10లో ఉంది. బీపీఎస్ క్రమబద్ధీకరణలో 984 అక్రమ కట్టడాలు గుర్తించగా.. 9.04శాతం మాత్రమే పరిష్కారమయ్యాయి. సుడా భూముల వినియోగంలో 117.79 ఎకరాల 6 స్థలాలు గుర్తించినా, ఇప్పటివరకు టెండర్లు పిలవలేదు.

పీఎం సూర్యఘర్ పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ లక్ష్యాలు భారీగా ఉన్నాయి. పీఎం కుసుమ్ పథకం ద్వారా 20.76 మెగావాట్ల సోలార్ పంపుసెట్లకు పపనులు కేటాయించారు. ఎక్సైజ్‌శాఖ పరంగా.. ఒడిశా సరిహద్దు అక్రమ మద్యం కేసులు గణనీయంగా తగ్గడం ఊరటనిచ్చే అంశం. 'ఆదాయంలో దూకుడు.. ప్రజాసేవలో దృష్టి' అనే సమతుల్యత సాధిస్తేనే జిల్లా నిజమైన సమగ్ర అభివృద్ధి దిశగా ముందడుగు వేయగలదన్నది ఈ నివేదికల సారాంశం.

# వారసత్వ భూములు.. రూ.100కే రిజిస్ట్రేషన్

**రైతులకు భారం లేకుండా హక్కుల బదిలీకి ప్రభుత్వ నిర్ణయం**
**జిల్లాలో 3.75 లక్షల కుటుంబాలకు లబ్ధి**



**నమస్తే హైదరాబాద్ :** కోటబొమ్మాళి/ నరసన్నపేట, డిసెంబరు 18: రైతులకు వారసత్వంగా సంక్రమించే వ్యవసాయ భూముల విషయమై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి పంపకం ఒప్పందాల రిజిస్ట్రేషన్ చార్జీల విషయంలో మార్పులు చేస్తూ ఇటీవల మార్గదర్శకాలు జారీచేసింది. తల్లి లేదా తండ్రి మృతి చెందితే వారసత్వంగా వ్యవసాయ భూముల హక్కుల కోసం ఇకపై రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయనవసరం లేదు. మార్కెట్ విలువ రూ.10లక్షల లోపు ఉన్న భూములకు కేవలం రూ.100 స్టాంపు డ్యూటీతో రిజిస్ట్రేషన్ చేసి వారసత్వ హక్కులు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భూమి విలువ రూ.10లక్షలు దాటితే రూ.1000 రుసుముగా రిజిస్ట్రేషన్ చార్జీ వసూలు చేయనుంది. దీంతో వారసత్వంగా సంక్రమించే రైతులకు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు చార్జీల భారం తగ్గనుంది. రిజిస్ట్రేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**గతంలో సమస్యలెన్నో..**

వారసత్వంగా సంక్రమించే వ్యవసాయ భూముల వివరాలకు సంబంధించి ఇప్పటివరకు ఇంటి యజమాని మృతి చెందితే ఆయన కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంతో భూ వివరాలు మార్పిడి (మ్యుటేషన్)కి సచివాలయాల్లో దరఖాస్తు చేసేవారు. కుటుంబ సభ్యుల నుంచి వీఆర్వో స్టేట్‌మెంట్ నమోదు చేసి ఆర్ఐ ద్వారా తహసీల్దార్‌కు నివేదించేవారు. తర్వాత వారసత్వ వాటాలను పంపిణీ ప్రకారం వెబ్‌ల్యాండ్‌లో రైతుల పేర్లు నమోదు చేసేవారు. ఈ తతంగం నిర్వహించేందుకు రెవెన్యూశాఖ అధికారులకు రూ.వేలల్లో ముడుపులు చెల్లించాల్సి వచ్చేది.

తల్లిదండ్రులు మరణించిన తరువాత వారసులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసినప్పటికీ యాజమాన్య మార్పులు సకాలంలో జరగకపోవడంతో రికార్డుల్లో అస్పష్టత ఏర్పడింది. పట్టాదారు పాసుపుస్తకాలు అందక రైతులు అనేక సమస్యలకు గురయ్యేవారు. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ రుసుము ఎక్కువ కావడంతో ఆసక్తి చూపేవారు కాదు. ఉదాహరణకు సుమారు రూ.15లక్షల విలువైన భూమిని ముగ్గురు కుటుంబ సభ్యులు పంచుకుంటే ఒకరికే మినహాయింపు ఉండేది. మిగిలిన ఇద్దరిపై ఒకశాతం రిజిస్ట్రేషన్ రుసుం ఒక శాతం విధించేవారు. ఎవరికైనా ఎక్కువ భాగం వచ్చినప్పుడు మూడు శాతం వరకు స్టాంపు రుసుం చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. ఇది గ్రామాల్లో పెద్ద భారమయ్యేది. కార్యాలయాల వద్ద జాప్యం, కుటుంబ సభ్యుల మధ్య అసమ్మతి వంటి సమస్యలు వేలాది పిటిషన్లను తెచ్చాయి. దీంతో చాలామంది రైతులు కేవలం రూ.100స్టాంపు పత్రాలపై ఒప్పందాలు చేసుకుని భూములను తమతమ భాగాలుగా పంచుకున్నారు. కానీ ఈ విధానం చట్టబద్ధం కాకపోవడంతో రికార్డుల్లో మార్పులు జరగకపోవడం, భూములను విక్రయించే సమయంలో కుటుంబ సభ్యులందరి సంతకాలు అవసరమవడంతోపాటు పలు పత్రాలు జత చేయాల్సి వచ్చేది. ఈక్రమంలో సివిల్ వివాదాలకు దారి తీసేది. రైతు తన సొంత భూమిని అమ్మాలన్నా, పూచీకత్తు పెట్టాలన్నా, రికార్డులు సరిగా లేక ఇబ్బందులు ఎదురయ్యేవి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇటువంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**కొత్త మార్గదర్శికాల ప్రకారం..**

ప్రభుత్వ తాజా మార్గదర్శకాల మేరకు.. ఇంటి యాజమాని మృతి చెందితే వారసత్వంగా లభించే వ్యవసాయ భూములపై హక్కులు పొందేందుకు కుటంబ సభ్యులంతా అఫిడవిట్(లీగల్ ఇయిర్) ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పత్రం ఆధారంగా వారసత్వ హక్కులను పొందేందుకు రిజిస్ట్రేషన్‌కు చేసుకోవచ్చును. వారసత్వ వ్యవసాయ భూములను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వెంటనే యాజమాన్యం కొత్తవారసుల పేర్లలోకి మారుతుంది. రికార్డులు ఆటోమేటిక్‌గా సవరించబడతాయి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక పట్టాదారు పాసుపుస్తకాలు జారీ అవుతాయి. దీంతో భూమిపై చట్టబద్ధమైన హక్కులు తమవేనని రైతులు నిర్ధారించుకోగలరు. వారు భూమిని అమ్మాలన్నా, పూచీకత్తుగా పెట్టి అప్పు తీసుకోవాలన్నా ఎటువంటి అవరోధం ఉండదు. ఎటువంటి కోర్టు కేసులు, అదనపు రుసుములు అవసరం ఉండదు, ఈ విధానం చిన్న రైతులు, అట్టడుగు వర్గాల కుటుంబాల్లో పెద్ద ఉపశమనం కలిగించనుంది. గ్రామాల్లో తరచుగా తలె త్తే భూమి వివాదాలు కూడా ఈ విధానంతో తగ్గే అవకాశముంది. ముఖ్యంగా సర్వే రికార్డులు సరిగా ఉండటం వల్ల పంటలపై అందించే సాయం, భూసంబంధిత ధ్రువపత్రాలు జారీ, పంటనష్ట పరిహారాలు వంటి అంశాలు సులభతరం అవుతాయి. ఈ విధానం వ్యవసాయ భూములకే మాత్రం వర్తిస్తుందని కోటబొమ్మాళి తహసీల్దార్ ఆర్.అప్పలరాజు తెలిపారు. ఇల్లు స్థలాలు, భవనాలు, వాణిజ్య ఆస్తులకు ఈ నిబంధనలు వర్తించవని స్పష్టం చేశారు.

**జిల్లాలో ఇదీ పరిస్థితి**

జిల్లాలో 13 సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో కుటుంబ ఆస్తులకు సరాసరి రోజుకు 5 లేదా 6 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. వ్యవసాయ భూములతోపాటు ఇతర స్థిరాస్తులు కూడా కలిపి ఇప్పటివరకు ఒకే దస్తావేజులో రాసుకుంటున్నారు. తాజా మార్గదర్శికాలతో వ్యవసాయ భూమికి మాత్రమే ఫీజుల భారం తగ్గించారు. ప్రస్తుతం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లకు ఆస్తి విలువపై ఒకశాతం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు ప్రభుత్వానికి చెల్లించాలి. వారతస్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ రూ.10లక్షల్లోపు ఉంటే స్టాంప్‌డ్యూటీ రూ.100 చెల్లించాలి. రూ.10లక్షలకుపైగాఉంటే రూ.1000 చెల్లిస్తే సరిపోతుంది. రిజిస్ట్రేషన్‌తో పట్టాదారు పాసుపుస్తకాలతో పూర్తి హక్కులు వారసులకు రానున్నాయి. జిల్లాలో సుమారు 3.5 లక్షల రైతు కుటుంబాలకు ఈ విధానంతో లబ్ధి చేకూరనుంది.

**వ్యవసాయ భూములకే మినహాయింపు**

వారసత్వంగా సంక్రమించే వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వం నిబంధనలు మార్పు చేసింది. లీగల్ ఇయిర్, ఆస్తి ఎవరి పేరు మీద ఉందో ఆయన మృతిచెందినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. లీగల్ ఇయిర్‌లో నమోదు ఆధారంగానే వారసులకు హక్కులు లభిస్తాయి. రిజిస్ట్రేషన్ విలువ రూ.10లక్షల లోపు ఉంటే స్టాంప్ డ్యూటీ రూ.100 మాత్రమే.

---

మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ విధానాలపై పశ్చిమ ప్రజల్లో సంతృప్తి



**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వం సూచించిన పారిశ్రామిక రంగం మినహా మిగిలిన అన్ని రంగా ల్లోనూ పశ్చిమ తన ప్రాధాన్యతను కాపాడుకుంది. పరిశ్రమలతో ఒప్పం దాల్లోనే కాస్త వెనుకపడింది. ఇతర జి ల్లాలకంటే అట్టడుగున ఉంది. భూము ల లభ్యత లేకపోవడంతో కొత్త పరిశ్ర మల స్థాపనకు ఒక్కరూ ముందుకు రాలేదు. ఇప్పటి వరకు మూడు కంపె నీలతోనే ఒప్పందం కుదుర్చుకున్నారు. అది తక్కువ పెట్టుబడితోనే సరిపెట్టు కోవాల్సి వచ్చింది. ఇతర రంగాల్లో మా త్రం వృద్ధి కనబరిచింది.

16,116 బంగారు కుటుంబాలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కున్న బంగారు కుటుంబాల విష యంలో జిల్లాలో 16,116 కుటుంబా లను గుర్తించారు. మార్గదర్శులను ఎంపిక చేయడంలో అధికార యంత్రాంగం కాస్త మెరుగైన పనితీరునే కనబర్చింది.

యువతకు ఉద్యోగాలు

జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 49 జాబ్‌మేళాలను నిర్వహించాల్సి ఉంది. ఇప్పటి వరకు 42 పూర్తి చేశారు. మరో ఏడు నిర్వహించాల్సి ఉంది. ప్రతి మేళాలోనూ యు వతకు సగటున 100 ఉద్యోగాలు లభిస్తున్నాయి. ప్రముఖ కంపెనీలే ప్లేస్‌మెంట్స్ కోసం వస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంకేవై, పీఎం విశ్వకర్మ పథకాల్లో 7456 మందికి రుణాలు మంజూరు చేశారు. స్వయం ఉపాధి కల్పించారు.

పన్నుల వసూళ్లలో ముందంజ

పంచాయతీల పన్నుల వసూళ్లలో ఇతర జిల్లాలతో పోలిస్తే మూడో స్థానంలో నిలచింది. ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని పంచాయతీల నుంచి రూ.36.37 కోట్లు వసూలు చేయాలి. రూ.7.38 కోట్లు మాత్రమే వసూలు చేశారు. జీఎస్టీ వసూళ్ల లోనూ జిల్లా వృద్ధి రేటు గణనీ యంగా పెరిగింది. గత ఏడాది రూ.240 కోట్లు వసూలు చేశారు. ఈ ఏడాది రూ.292 కోట్లకు చేరింది.

స్వమిత్వ సర్వే

స్వమిత్వ సర్వేలో జిల్లా అధికారులు లక్ష్యాలను అధికంగా పెట్టుకున్నా రు. మొదటి దశలోనే 197 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి 48 గ్రామాల్లో సర్వే పూర్తయ్యింది. దీని వల్ల పంచాయతీల్లోని నివాసాలు, ఇళ్ల స్థలాలు అన్ని వెబ్‌ల్యాండ్‌లో కనిపిస్తాయి. సరిహద్దులతో సహా యజమాని పేరు ఉంటుంది. దీనివల్ల ఇంటి యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేసుకునే విధానానికి చెక్ పడనుంది. సర్వే గ్రామాలు అధికంగా ఎంపిక చేసు కోవడంతో పూర్తి చేసే జిల్లాల పరంగా జిల్లా వెనుకపడింది. అదే ఇతర జిల్లాల్లో 100లోపు గ్రామా లను ఎంపిక చేసుకున్నారు. దాని వల్ల సర్వే పూర్తిచేసిన గ్రామాల శాతం అధికంగా ఉంది.

యూనిట్ వ్యయం తగ్గించండి

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనలో మత్స్యకారులకు అంది స్తున్న యూనిట్ వ్యయాన్ని తగ్గిం చాలంటూ సదస్సులో కలెక్టర్ నాగ రాణి కోరారు. బోటుతోపాటు, 150 కేజీల వల, 5 హెచ్‌పి మోటార్‌ను రూ.5 లక్షలకు ఇస్తున్నారు. బోటు యూనిట్ రూ.3 లక్షలలోపే ఉంటే అధిక మంది తీసుకుంటారని సీఎం దృష్టికి కలెక్టర్ తీసుకువెళ్లారు.

పలు అంశాల్లో ముందంజ

ఎరువుల లభ్యతలో రైతులకు వెన్నుదన్నుగా నిలవడంతో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆర్‌వోఆర్ సర్వే, మహిళలపై నేరాల కట్టడిలోను ముందంజలో నిలిచింది.

విద్యుత్ సేవలు, మారక ద్రవ్యాల నియంత్రణ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, ప్రజా వైద్యం అందించడంలో జిల్లాకు రెండో స్థానం దక్కింది.

ఆర్టీసీ బస్సులు, దీపం పథకం 2.0 అమలు, పారిశుధ్య నిర్వహణలో జిల్లా మూడో స్థానంలో నిలిచి మంచి గుర్తింపునే దక్కించుకుంది.

కాలుష్య నియంత్రణలో మాత్రం వెనుకపడింది. బస్ స్టేషన్‌లు, అన్నాక్యాంటీన్‌ల నిర్వహణలో విత్తనాలు పంపిణీలో 8 నుంచి 13 ర్యాంకుల మధ్యలో పశ్చిమ తన స్థానం నిలుపుకొంది.

# కుటుంబ సభ్యులపై మంత్రి నారా లోకేశ్ సరదా వ్యాఖ్య



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులపై చేసిన ఓ సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన తండ్రి, తల్లి, భార్య వరుసగా ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవడంతో, వారితో పోటీపడటం ఏ ఎన్నికల కన్నా కష్టంగా ఉందని ఆయన చమత్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్-2025' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో లోకేశ్ స్పందిస్తూ, "నాన్న 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు గెలుచుకున్నారు. అమ్మ 'గోల్డెన్ పీకాక్' అవార్డును ఇంటికి తీసుకొచ్చారు. నా భార్య దేశంలోనే 'అత్యంత శక్తిమంతమైన వ్యాపారవేత్తల్లో' ఒకరిగా నిలిచారు. ఈ కుటుంబంతో పోటీ పడటం ఏ ఎన్నికల కన్నా కష్టమని నేను తెలుసుకుంటున్నాను అని తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.ఇటీవలే లోకేశ్ మాతృమూర్తి నారా భువనేశ్వరి లండన్‌లో జరిగిన కార్యక్రమంలో 'గోల్డెన్ పీకాక్' అవార్డును స్వీకరించారు. అదేవిధంగా, ఆయన అర్ధాంగి నారా బ్రహ్మణి 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' పురస్కారాన్ని అందుకున్నారు. ఇప్పుడు చంద్రబాబుకు కూడా అరుదైన గౌరవం దక్కడంతో, నారా లోకేశ్ చేసిన ఈ ఫన్నీ కామెంట్ ప్రాధాన్యత సంతరించుకుంది. కుటుంబ సభ్యుల విజయాలను ఉటంకిస్తూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.

# కర్నూలు జిల్లాలో 34, నంద్యాల జిల్లాలో 8 పరిశ్రమలకు ఆమోదం

**36 వేల ఉద్యోగాల కల్పన**

**స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రాబడిలో పురోగతి**

**మున్సిపాలిటీలకు ఆర్థిక భరోసా ఎల్ఆర్ఎస్**

**కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం**




**నమస్తే హైదరాబాద్ :** కర్నూలు, డిసెంబరు 18: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు అమరావతి సచివాలయంలో గురువారం రెండో రోజు జరిగింది. ఈ సదస్సుకు కర్నూలు, నంద్యాల జిల్లాల మంత్రులు టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, కలెక్టర్లు డాక్టర్ అట్టాడ సిరి, రాజకుమారి, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, సునీల్ షెరాన్ హాజరయ్యారు. వివిధ శాఖల్లో సాధించిన పురోగతిపై చర్చించారు. సాధించాల్సిన లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా ఉమ్మడి కర్నూలు జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. కలెక్టర్ల సదస్సులోనూ ఈ రెండు జిల్లాలపై ఆసక్తిగా సమీక్ష చేశారు. పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ఆశయంగా కూట మి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, అందుకు తగ్గట్టుగా కలెక్టర్లు, అధికారులు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. 18నెలల్లో కర్నూలు జిల్లాలో 34, నంద్యాల జిల్లాలో 8పరిశ్రమలకు ఎంవోయూ, మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వాటి ద్వారా 36వేల మంది యువతకు ఉద్యోగాల వస్తాయన్నారు. జాబ్ మేళ కార్యక్రమాలు ద్వారా మరింత మంది యువతకు ఉపాధి చూపాలని సూచించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ రాబడి గణనీయంగా వృద్ధి సాధించింది. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న నగరపాలక, పురపాలక సంఘాలకు లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) ఆర్థికంగా అండగా నిలిచింది. గత ఏడాదితో పోలిస్తే జీఎస్టీ, ఇతర పన్నులు రాబడి వృద్ధి సాధించింది. వివిధ అంశాలపై ప్రభుత్వం విడుదల చేసిన నివేదికపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

యువత, ఉపాధికి ప్రాధాన్యం

సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం 18 నెలల్లో పరిశ్రమలు ఏర్పాటుకు పెద్దపీట వేసింది. కర్నూలు జిల్లాలో 15 పరిశ్రములు ఎంవోయూ చేసుకున్నాయి. 19 పరిశ్రమలు మంత్రివర్గం అమోదం పొందాయి. 34 పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాయి. వీటి ద్వారా రూ.71 వేల కోట్ల పెట్టుబడులు, 32 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. నంద్యాల జిల్లాలో 8 పరిశ్రమలు ఎంవోయూ, మంత్రివర్గం ఆమోదం పొందాయి. వీటి ద్వారా రూ.7 వేల కోట్లు పెట్టుబడులు, నాలుగు వేల మందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. 2024 జూన్ నుంచి నవంబరు వరకు పరిశ్రమలు, గనులు భూగర్భ వనరులు, ఎన్ఆర్‌డీసీఏపీ, పర్యాటక రంగం విభాగాల్లో కర్నూలు జిల్లాలో 3,515, నంద్యా జిల్లాలో 12,804 మందికి ఉ ద్యోగావకాశాలు కల్పించారు. కర్నూలు జిల్లాలో 78 జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహిస్తే 372 కంపెనీలు హాజరై 4,275 మంది ఉద్యోగాలు ఇచ్చాయి. నంద్యాల జిల్లాలో 62 జాబ్ మేళాలు నిర్వహిస్తే 386 కంపెనీలు హాజరై 4,276 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తోంది.

పురపాలక ఆదాయం భేష్

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన అనధికారిక లే-అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) నగరపాలక, మున్సిపాలిటీలకు ఆదాయ వనరుగా నిలిచింది. ఈ పథకం ద్వారా కర్నూలు జిల్లాలో కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీల్లో 5,897 దరఖాస్తులు స్వీకరించి రూ.20.87 కోట్లు నిధులు సమకూర్చుకున్నారు. అదే నంద్యాల జిల్లాలో నంద్యాల, ఆత్మకూరు, డోన్, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లె మున్సిపాలిటీల్లో 723 దరఖాస్తులు రాగా రూ.2.53 కోట్లు ఆదాయం వచ్చింది. అక్రమ భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్) కింద కర్నూలు జిల్లాలో 1162 అక్రమ నిర్మాణాలు గుర్తిస్తే క్రమబద్ధీకరణకు 129 దరఖాస్తులు రాగా వారి నంచి రూ.12.9 లక్షలు ప్యానెల్ అమౌంట్ వచ్చింది. నంద్యాల జిల్లాలో 871 అక్రమ నిర్మాణాలు గుర్తిస్తే.. క్రమబద్ధీకరణకు 60 వచ్చాయి. వాటి నుంచి ప్యానెల్ అమౌంట్ రూ.10.22 లక్షలు సమకూరింది.

రిజిస్ట్రేషన్ రాబడిలో వృద్ధి

ఉమ్మడి జిల్లాల్లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం రాబడిలో గణనీమైన వృద్ధిని సాధించింది. వివిధ రిజిస్ట్రేషనల ఫీజులు, స్టాంప్ డ్యూటీ ద్వారా 2024 ఏప్రిల్ నుంచి నవంబరు 30 వరకు కర్నూలు జిల్లా రూ.146.04 కోట్లు రాబడి వచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు 30 వరకు రూ.197.52 కోట్లు రాబడి లక్ష్యం కాగా రూ.235.26 కోట్లు రాబట్టి 61.09 శాతం వృద్ధి రేటు సాధించి రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లా గతేడాది రూ.71.98 కోట్లు రాబడితే, ఈ ఏడాది రూ.100.13 కోట్లు టార్గెట్ ఇస్తే నవంబరు 30 వరకు రూ.134.05 కోట్లు రాబట్టి 86.24 శాతం వృద్ధి రేటును నమోదు చేసుకొని రాష్ట్రంలో నంబరు వన్ స్థానంలో నిలిచింది.

ఉమ్మడి జిల్లాలో పరిశ్రమలు,
పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలు
వివరాలు కర్నూలు నంద్యాల
ఫ ఎంవోయూ:
పరిశ్రమలు 15 4 పెట్టుబడులు (రూ.కోట్లు) 21,000 ౧ ఉద్యోగాలు 11,000
1,000 ఫ మంత్రివర్గం ఆమోదం: పరిశ్రమలు 19 4
పెట్టుబడులు (రూ.కోట్లు) 50,000 7,000
ఉద్యోగాలు 21,000 3,000
ఫ మొత్తం:
పరిశ్రమలు 34 8
పెట్టుబడులు (రూ.కోట్లు) 71,000 7,000
ఉద్యోగాలు 32,000 4,000

2024 జూన్ నుంచి వివిధ
రంగాల్లో కల్పించిన ఉద్యోగాలు
రంగం కర్నూలు నంద్యాల
పరిశ్రమలు 1,873 476
మైనింగ్ శాఖ 157 181
ఎన్ఆర్ఈడీసీఏపీ 1,415 11,876
పర్యాటక రంగం 70 ౧
మొత్తం 3,515 12,804

పెరిగిన జీఎస్టీ ఆదాయం

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జీఎస్టీ సహా వివిధ పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కర్నూలు జిల్లాలో జీఎస్టీ, వివిధ పన్నుల ద్వారా రూ.432.41 కోట్లు ఆదాయం వస్తే 2025-26 నవంబరు వరకు రూ.525.63 కోట్లు రాబట్టి 21.56 శాతం వృద్ధి రేటు నమోదైంది. నంద్యాల జిల్లా గతేడాది రూ.178.55 కోట్లు రాబడితే ఈ ఏడాది నవంబరు వరకు 187.01 కోట్లు ఆదాయం సమకూర్చి 4.73 శాతం పెరిగింది. కేవలం నవంబరు నెలలో ఒక్కటే కర్నూలు జిల్లా గతేడాది రూ.70.28 కోట్లు వస్తే ఈ ఏడాది రూ.73.94 కోట్లు రాబట్టి 5.19 శాతం పెరుగుదల సాధించింది. నంద్యాల జిల్లాలో రూ.23.70 కోట్లు రాబడితే ఈ ఏడాది రూ.16.51 కోట్లు మాత్రమే రాబట్టి 30.33 శాతం లోటును నమోదు చేసుకోవడం గమనార్హం.

ప్రభుత్వ పథకాల అమలు ఇలా..

కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అమలు ఫర్వాలేదు అనిపిస్తోంది. పీఎం విశ్వకర్మ పథకం కింద కర్నూలు జిల్లాలో 14,759 మందికి లబ్ధి చేకూర్చాలని లక్ష్యం కాగా 14,279 మంది ప్రయోజనం చేకూర్చారు. నంద్యాల జిల్లాలో 3,997 మందికి గానూ 3,934 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చారు. పీఎంకేఈవై కింద కర్నూలు జిల్లాలో 780, నంద్యాల జిల్లాలో 660 మంది లబ్ధిదారులకు చేయూత అందించాలని లక్ష్యం పెట్టుకున్నారు. వివిధ పథకాల అమలు తీరు ఫర్వాలేదని కలెక్టర్ల సమీక్షలో సీఎం చంద్రబాబు ప్రశంసించారు.పీ-4లో నంద్యాల టాప్

పీ-4, బంగారు కుటుంబాల ఎంపికలో నంద్యాల జిల్లా టాప్‌లో నిలిచింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సర్వే చేయగా 35,171 మందిని దత్తత తీసుకున్నారు. జీఎసడబ్ల్యూసీతో అనుబంధం పెంచుకున్న బంగారు కుటుంబాలు 3.24 శాతంతో నంద్యాలో మొదటి స్థానంలో నిలిచింది. కర్నూలు జిల్లాలో 31,399 మందిని దత్తత తీసుకున్నారు. 0.08 శాతంతో కర్నూలు జిల్లా 23వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

తగ్గిన మద్యం కేసులు

కూటమి ప్రభుత్వం మద్యం పాలసీలో తీసుకువచ్చిన మార్పులతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం కేసులు భారీగా తగ్గాయి. గత ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు 1,363 కేసులు నమోదైతే ఈ ఏడాది 414 కేసులకు పడిపోయింది. నంద్యాల జిల్లాలో గతేడాది 67 కేసులు నమోదైతే ఈ ఏడాది కేవలం 10 కేసులు మాత్రమే నమోదు కావడం కొసమెరుపు. 2023 అక్టోబరు నుంచి 2024 నవంబరు వరకు కర్నూలు జిల్లాలో 34,565 లీటర్లు అక్రమ మద్యం (ఎడీపీఎల్) సీజ్ చేస్తే, ఈ ఏడాది 10,604 లీటర్లు సీజ్ చేశారు. గతంలో పోలిస్తే 69 శాతం తగ్గింది.

మైనింగ్ శాఖ జీవీఏ లక్ష్యం

గనులు, భూగర్భ వనరుల శాఖ జీవీఏ సాధన లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కర్నూలు జిల్లాలో రూ.1,058 కోట్లు, నంద్యాల జిల్లా రూ.757 కోట్లు లక్ష్యం పెట్టుకున్నారు. ఈ శాఖ పనితీరులో నంద్యాల జిల్లా ఏ క్యాటగిరి, కర్నూలు జిల్లా బీ క్యాటగిరిలో ఉన్నాయి. మేజర్ మినరల్ లీజు ఎన్ఓసీల కోసం కర్నూలు జిల్లాలో 25 దరఖాస్తులు వస్తే ఆరుగురికి ఎన్ఓసీ ఇచ్చారు. నంద్యాల జిల్లాలో 11కు గానూ 9 జారీ చేశారు. రెండు జిల్లాలో సంతృప్తి శాతం 67-69 శాతం నమోదు చేసుకుంది. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ పనితీరుపై కూడా కలెక్టర్ల సదస్సులో ప్రధానంగా చర్చించారు. ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారుల కనెక్టివిటీపై చర్చించినట్లు తెలిసింది.

సంక్షేమ హాస్టళ్లను పెంచాలి

జిల్లాలో వలసలు ఎక్కువగా ఉన్నాయి. తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వలసలు వెళ్లడం వల్ల చదువులు మధ్యలో ఆగిపోతున్నాయి. దీంతో అదనంగా సంక్షేమ హాస్టళ్లను మంజూరు చేయాలి. దీనిపై కలెక్టర్ల సదస్సులో మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. ఆయన సానుకూలంగా స్పందించారు. అదే క్రమంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని సీఎం చంద్రబాబుకు వివరించడం జరిగింది. రాయలసీమ జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చే దిశగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

# ఉత్తమ యజమాన్య పద్ధతులను పాటించాలి..వక్తలు

**నమస్తే హైదరాబాద్ :** "దక్షిణ ప్రాంత తేలిక నేలల్లో సుస్థిరమైన నాణ్యమైన ఎఫ్ సి వి పొగాకు ఉత్పత్తి కోసం ఉత్తమ వ్యవసాయ పద్ధతులను సమగ్రపరచడం" అనే అంశంపై రైతులకు క్షేత్ర సిబ్బందికి కందుకూరు ఏపీ ఎఫ్ నెంబర్ 26 పొగాకు బోర్డు ఆవరణలో కార్యశాల సమావేశము గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఒంగోలు పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎస్.రామారావు మాట్లాడుతూ రైతులు పొగాకు సాగులో ఉ త్తమ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా నాణ్యమైన పొగాకును పండించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుంటూరు పొగాకు బోర్డు కేంద్రకార్యాలయం నుండి మేనేజర్ ఎక్సటెన్షన్ జె.సురేఖ, ఎన్ ఐ ఆర్ సి ఏ పరిశోధన కేంద్రం కందుకూరు హెడ్ శాస్త్ర వేత్త డాక్టర్ ఎం.అనురాధ, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.గంగాధర, కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్ బాబు, ఐటిసి జిపిఐ కంపెనీల ప్రతినిధులు, పొగాకు బోర్డు వివిధ వేలం కేంద్రాల నుండి వేలం నిర్వాహణాధికారులు, క్షేత్రసిబ్బంది, రైతులు హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ రైతులు పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు చేపట్టి నాణ్యమైన పొగాకు పండించాలని తెలిపారు.దీనికోసం పొగాకు పంటకు ముందు పచ్చి రొట్ట పైరు సాగుచేయాలని కోరారు. నాట్లు వేసేటప్పుడు నాణ్యమైన నారును ఎంచుకొని మరీ ముఖ్యంగా ట్రే విధానం ద్వారా సాగుచేసి ఉ పగించాలన్నారు.. దీనివలన పంట అంతా ఒకేసారి పంటకు వస్తుందని తెలిపారు. పొగాకు ప్రధాన పొలంలో ఎరువులను సమతుల్యంగావినియోగించాలని ముఖ్యంగా పొటాష్ ఎరువు ఉపయోగిం ంచాలని కోరారు. దీనివలన పొగాకు పంటకు చీడ పీడలను తట్టుకొనే శక్తి, బెట్ట పరిస్థితులను తట్టుకొనే శక్తి పెరుగుతుందని, దిగుబడి తోపాటు పొగాకు నాణ్యత పెరుగుతుందని తెలిపారు. పొగాకు లో విచ్చలవిడిగా పురుగు తెగుళ్ల మందులు వాడకూడదని, అవసరమైన అప్పుడే సిఫారసు చేసిన మందులను మాత్రమే వాడాలని కోరారు. సమగ్ర సస్యరక్షణ చర్యలనుచేపట్టి పురుగుల తెగుళ్ల నివారణ చేపట్టాలని కోరారు.పొగ మల్లె నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. అలానే పక్వానికి వచ్చిన ఆకులనే రెలచాలని, బారన్ లో పరిధికి మించి అల్లిన కర్రలను పెట్టకూడదని, క్యూరోమీటర్ ను ఖచ్చితంగా వాడాలని దీని వలన అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు.

# కృష్ణాజిల్లా సీనియర్ మెన్, ఉమెన్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు



**నమస్తే హైదరాబాద్ :** కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 20వ తేదీన గుణదలలోని టి గిఫ్ క్రీడా మైదానంలో సీనియర్ పురుషుల, మహిళల షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ సంఘం అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఆసక్తి గల క్రీడాకారులు ఎవరైనా ఒరిజినల్ ఆధార్ కార్డుతో హాజరు కావాలన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ప్రకాశం జిల్లా, కరేడులో డిసెంబర్ 25, 26 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ జట్టుకు ప్రాతినిత్యం వహిస్తారని అన్నారు.

# ఇంకిన భూగర్భజలం!

**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో భూగర్భ జలాల మట్టాలు ఇంకిపోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మునుపెన్నడూ లేని విధంగా గోదావరి చెంతనే ఉన్న గత నవంబరు నెలాఖరు నాటికి జిల్లా సగటు 16.22 మీటర్లకు నీటి మట్టాలు చేరాయి. వాస్తవంగా మూడు మీటర్లే లోపు ఈ మట్టం రీడింగ్ నమోదు కావాల్సి ఉంది. వర్షపాతం మెరుగ్గా ఉన్న భూగర్భ జలాల పెంపునకు ఏ విధమైన చర్యలు కొంత కాలంగా లేవు. గోదావరి జిల్లాల్లో భూగర్భ జలం అడు గంటడమేమిటి? ఈ పరిస్థితి ఏమిటంటూ సీఎం చంద్ర బాబు నాయుడే కలెక్టర్ల సదస్సులో ఆశ్చర్యం వ్యక్తం చేశా రు.నివేదిక తయారు చేసిన గత కలెక్టర్, సీనియర్ అధి కారి కాటంనేని భాస్కర్‌ను ఆయన తర్కించి అడిగి క్రాస్ చెక్ చేసుకోవాలన్నారు. ఈ అంశంపై భూగర్భజల శాఖను ఆరా తీయగా 16.22 మీటర్లకు నీటి మట్టాలు చేరాయని డిప్యూటీ డైరెక్టర్ పైల కోదండరావు 'ఆంధ్రజ్యోతి'కి తెలి పారు. మట్టాలు పడిపోవడం వల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

72 చోట్ల ప్రీజోమీటర్లతో లెక్కలు

జిల్లాలో 72 చోట్ల ప్రీజోమీటర్ల ద్వారా భూగర్భ జలాలు అంశంపై రీడింగ్‌లను అధికారులు నమోదు చేస్తారు. కొన్ని మండలాల్లో ఈ మీటర్లు రెండు నుంచి 4 వరకు ఏర్పాటు చేశారు. ప్రతీ నెల రీడింగ్ తీసి ఆ మేరకు జల మట్టాలు పెరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉం ది. వేసవిలో జిల్లాలో 8, వర్షాకాలం లో 3 మీటర్లు సగటు మట్టాలు నమోదు కావాలి. ఈవిధంగా ఉం టేనే వాతావరణంలో సమతుల్యత ఉ ంటుంది. మండలాల వారీగా నీటిమట్టాలుద్వారకా తిరుమల జి.కొత్తపల్లిలో 74.60 మీటర్లు, కొయ్యలగూడెం 79.78 ముసునూరు 62, లింగపాలెం 41.36 నూజివీడు 40.30 కామవరపుకోట 46.59 పెదవేగిలో 35.59 నమోదు కావడం ఆందోళన రేకెత్తిసున్నాయి.ప్రత్నామ్నాయ ఏర్పాట్లకు నిధుల కొరత

భూగర్భ జలాలు వృద్ధి చెందాలంటే జిల్లా వ్యాప్తంగా 924 చోట్ల రీచార్జి షాఫ్ట్‌లను ఏర్పాటు చేసి.. భూమిలోకి బోర్ల ద్వారా నీటిని పంపుతుండాలి. మరోవైపు 1,610 చోట్ల చెక్‌డ్యామ్‌లను నిర్మించాలని ప్రతిపాదించారు. వీటికి నిధులు కొరతే ప్రధానంగా కారణంగా చెబుతున్నారు. రైతుల పొలాల్లోను విరివిగా ఫారమ్ పాండ్స్ ఏర్పాటు చేసినా భూగర్భజలం కొంతమేర వృద్ధి చెందుతుంది. జిల్లాకు చేరుకున్న కలెక్టర్ వెట్రిసెల్వి భూగర్భజలాలు వృద్ధిపై సమీక్ష జరిపే అవకాశం ఉంది. అధికారులు కూడా దిద్దుబాటు చర్యలకు పూనుకొనే దిశగా అడుగులు వేస్తున్నారు.




# మెగా డీఎస్సీ విజేతలు ఘనంగా అభినందన ఎస్టీయు ఏపీ

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం గుడివాడలోని శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ప్రతిస్టాత్మకంగా నిర్వహించిన 2025 మెగా డిఎస్సి లో ప్రభుత్వ ఉద్యోగం సాధించి విజేతగా నిలిచి గుడివాడ పురపాలక సంఘంలో అడిగిడిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను అభినందన సభ పెట్టి ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషిని, అంకితభావాన్ని గౌరవించి, పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి సన్మానం చేసే కార్యక్రమం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ రజిని మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించి, సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గుడివాడ లోని ఏకేటిపి పాఠశాలలో మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించిన పోకతోట సుమలత మాట్లాడుతూ ఈ సన్మానం తనకు మరింత ఆనందాన్ని, బాధ్యతను పెంచిందని, మరింత ఉత్సాహంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ పట్టణ అధ్యక్షులు కేజే డానియల్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరసా శ్రీను, గుడివాడ పట్టణ గౌరవాధ్యక్షులు పివి సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పీవీఎన్డి ప్రసాద్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఐ అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రకాష్ బాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కొన్ని జిల్లాల్లో నేరాలు పెరగడంపై చంద్రబాబు అసంతృప్తి



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో పోలీసింగ్ అంటే నేరస్థుల్లో భయం కలగాలని, శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్ష వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని జిల్లాల్లో నేరాల సంఖ్య పెరుగుతున్న తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లతో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ మొత్తం మీద తగ్గినా, కొన్ని జిల్లాల్లో మాత్రం ఆందోళనకరంగా పెరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు."అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయో లోతుగా అధ్యయనం చేయాలి. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ఆస్తి సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు కావడానికి కారణాలేమిటి శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. జిల్లాల మధ్య నేరాల రేటులో ఇంత వ్యత్యాసం ఉండటంపై దృష్టి సారించాలని సూచించారు.అంతకుముందు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా నేరాల రేటు 5.5 శాతం తగ్గిందని, ముఖ్యంగా మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గినప్పటికీ, కొన్ని జిల్లాల్లో వేర్వేరు కారణాలతో క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని తెలిపారు. ఉదాహరణకు, అన్నమయ్య జిల్లాలో వలస కూలీల కారణంగా కొన్ని నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో డిటెక్షన్ రేటు 56 శాతంగా, రికవరీ రేటు 55 శాతంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా విజయవాడ సీపీ రాజశేఖర బాబు మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగంతో నేరాలను అదుపు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. నగరంలో కమ్యూనిటీ సహకారంతో 10 వేల సీసీ కెమెరాలతో డ్యాష్ బోర్డును ఏర్పాటు చేశామని, ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకుంటున్నామని వివరించారు.అయితే, మొత్తం మీద కొన్ని జిల్లాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, క్షేత్రస్థాయిలో పరిస్థితులను చక్కదిద్ది, ప్రజలకు భద్రతాభావం కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులకు గట్టిగా సూచించారు.


# 22ఏ భూముల సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న భూ వివాదాల శాశ్వత పరిష్కారంపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కలెక్టర్ల సదస్సు రెండో రోజున భూ సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తున్న 22ఏ భూముల వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, వచ్చే కలెక్టర్ల సమావేశంలో ఇదే మొదటి అజెండాగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విశాఖపట్నంలోని కొన్ని భూ వివాదాల్లో కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందంటూ తన దృష్టికి వచ్చిన ఫిర్యాదుల గురించి ప్రస్తావించారు. దీనిపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, భూ వివాదాల్లో రాజకీయ నాయకుల జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించవద్దని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు గట్టిగా ఆదేశాలు జారీ చేశారు. అలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకూడదని, భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తేల్చి చెప్పారు. విశాఖ, అనకాపల్లి సహా మరికొన్ని జిల్లాల్లో భూ కబ్జాలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు.గత ఐదేళ్ల పాలనలో (2019-24) భూ రికార్డుల వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమంగా నిర్వహించిన రెవెన్యూ రికార్డులను గందరగోళంలోకి నెట్టారని అన్నారు. ప్రజలకు చెందాల్సిన భూములను దక్కకుండా చేసేందుకు, వాటిని వివాదాల్లోకి నెట్టేందుకు ఉద్దేశపూర్వకంగా 22ఏ జాబితాలో చేర్చారని విమర్శించారు. దీనివల్లే ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కార వేదికలకు వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికం భూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని పేర్కొన్నారు. భూ సమస్యలను వంద శాతం పరిష్కరించి, ప్రజలకు సక్రమంగా డాక్యుమెంట్లు అందించాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని పునరుద్ఘాటించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు.భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత తీసుకువచ్చేందుకు అన్ని రిజిస్ట్రేషన్, ఆస్తి పత్రాలను డిజిటలైజేషన్ చేస్తున్నామని సీఎం వివరించారు. లింక్ డాక్యుమెంట్లను కూడా డేటా వేర్‌హౌస్‌లో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను వెంటనే జారీ చేయాలని, ఇకపై ప్రింటింగ్ అయిన చోట నుంచే నేరుగా రైతులకు చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లు కూడా నేరుగా యజమానుల ఇళ్లకే చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. 20-30 ఏళ్లుగా ఇళ్లలో నివసిస్తున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.చివరగా, జిల్లాల వారీగా రెవెన్యూ రాబడులపై దృష్టి సారించాలని, పన్ను ఎగవేతలు, మానిప్యులేషన్ జరగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రం ఒక్కరోజు కూడా ఆదాయం కోల్పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. మొత్తంగా, భూ వివాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు




# కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు,

## కలెక్టర్‌ను వెట్రిసెల్విని అభినందించిన సీఎం
## జీఎస్టీలో మెరుగ్గా 11.. రెవెన్యూ వసూళ్లలో 19వ స్థానం
## .. పంచాయతీ పన్నుల వసూళ్లలో 24వ స్థానం



**నమస్తే హైదరాబాద్ :** ఏలూరు,డిసెంబరు 18 : ఏలూరు జిల్లాలో సారా నిర్మూలనకు చేపట్టిన 'మార్పు' కార్యక్రమం భేష్ అంటూ సీఎం చంద్రబాబు నాయుడు కితాబునిచ్చారు. సారాపై ఉక్కుపాదం మోపామంటూ అనుకోకుండా వారికి ప్రత్నామ్నాయ ఉపాధి కల్పించి, సారా తయారీని భవిష్య త్తులో నిలువరించే దిశగా చర్యలు తీసుకోవడం మంచి నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమ లు చేయాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. అమరావతి లో జరుగుతున్న కలెక్టర్ల సదస్సు లో రెండోరోజు గురు వారం జిలాల్ల వారీగా బెస్ట్ ప్రాక్టీస్‌లు చేపట్టిన కలెక్టర్లు వివిధ అంశాలపై ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

కలెక్టర్ కె.వెట్రిసెల్వి తాము జిల్లాలో అమలు చేస్తున్న 'మార్పు' కార్యక్రమంపై ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలో సారా తయారీ వీడిన కుటుంబాలను ప్రత్యామ్నాయ ఉపాధికి మార్పు పథకం ద్వారా సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని వివరించారు. ఆమె మాట్లాడుతూ 'నవోదయం 2.0 ద్వారా సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దే క్రమంలో ఏలూరు జిల్లాలో సారా తయారీని వీడిన కీలకమైన 16 గ్రామాల్లో 226 కుటుంబాలను ఎంపిక చే శాం. జిల్లాలలో 15 మండలాల్లో 141 గ్రామాల్లో సారా అక్రమ మద్యం సరఫరాను గుర్తించి కట్టడి చేస్తూనే స్వయం సహాయక సంఘాల ద్వారా మార్పు సారా తయారీ వీడిన వారిని గుర్తించాం. ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలందజేశాం. 40 కుటుంబాలకు తొలి విడతగా రూ.31.40 లక్షలు రుణాలను అందచేశాం. ఈ ఏడాది మేలో గుర్తించి రుణాలివ్వగా, ప్రతీ నెల ఉపాధి యూనిట్ల ద్వారా రూ.8 వేల నుంచి రూ.15 వేలు ఆదాయం సంపాదిస్తున్నారు. వీరిని నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం. వచ్చే నెలలో మరో 55 కుటుంబాలకు రుణాలు అంద జేస్తాం సార్'.. అని కలెక్టర్ వివరించారు. దీనికి సీఎం చంద్రబాబు స్పందిస్తూ కలెక్టర్‌ను అభినందించారు.

22ఏ భూముల సమస్యపై చర్చ

కలెక్టర్ ప్రసంగం సందర్భంలోనే జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ 22ఏ భూముల సమస్య పరిష్కారానికి జిల్లాలో చేపట్టిన మెగా గ్రీవెన్స్‌పై సీఎం వద్ద ప్రస్తావిం చారు. జిల్లా యంత్రాంగాన్ని, మంత్రిని సీఎం అభినందిస్తూ ఏలూరును ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లోనూ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పన్నుల వసూళ్లలో అట్టడుగున..జిల్లాలో వివిధ పన్నుల వసూళ్లలో జిల్లా వెనుకబడింది. రెవెన్యూ వసూళ్లలో 19వ స్థానంలో నిలిచింది. గనుల శాఖ ఆదాయంలో భాగంగా జీవీఏలో 0.2 శాతంతో ఏలూరు 23వ స్థానంలో నిలిచింది. పంచాయతీ పన్నుల వసూళ్లలో 24వ స్థానంలో నిలిచింది. పాత బకాయిలు రూ.12 కోట్ల 14 లక్షలు, ప్రస్తుత సంవత్సరం రూ.42 కోట్ల 32 లక్షలతో కలుపుకుంటే రూ.54.47 కోట్ల వసూలు చేయాల్సి ఉండగా, కేవలం రూ.5.36 కోట్లు వసూలు చేశారు. స్వమిత్ర సర్వేలో 11వ స్థానంలో నిలిచింది. 300 గ్రామాలకు 182 గ్రామాల్లో సర్వే పూర్తి కాగా 118 గ్రామాల్లో చేయాల్సి ఉంది.

జీఎస్టీ వసూళ్లలో ఏలూరు 11వ స్థానంలో నిలిచింది. 98.14 కోట్లకు 122,87 కోట్ల లక్ష్యాలను చేరుకుంది. వృద్ధిరేటు 6.04 శాతం ఉంది. 21వ స్థానంలో నిలిచింది. జిల్లాలో నిర్వహించిన ఏడు జాబ్ మేళాలకు 342 పరిశ్రమల యాజమాన్యాలు %-% హాజరు కాగా 2,504 మందికి ఉద్యోగాలు కల్పించారు. నియోజకవర్గానికి 417 మంది ఉద్యోగాలు కల్పించగలిగారు. జిల్లాకు 20వ స్థానం లభించింది. పీఎంకేవై కింద 360 యూనిట్ల ద్వారా 9వ స్థానంలో నిలిచింది. నిరుద్యోగులకు వర్క్‌ఫ్రమ్ కౌశలం స్కిల్ అసెసెమ్‌మెంట్‌లో 90,739 మందికి 3,884 మంది పరీక్షలకు హాజరయ్యారు.విశాఖ పెట్టుబడుల సదస్సులో పరిశ్రమల స్థాపనకు నాలుగు సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఒక కంపెనీ ప్రతిపాదనను అంగీకరించి కోటి రూపాయలు పెట్టుబడి పెట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 2024 నుంచి 384 మందికి పరిశ్రమల శాఖ ద్వారా, గనులశాఖ ద్వారా 54 మంది, మొత్తం 442 మంది ఉద్యోగాలు కల్పించారు. ఉచిత %-% ఇసుక విధానంలో 69 శాతం సంతృప్తిస్థాయి ప్రజల నుంచి వ్యక్తమైంది.

విద్యుత్ ఆదాలో భాగంగా సోలార్ యూనిట్లు ఏర్పాటులో 27,053 మంది ఎస్సీ, ఎస్టీ, 92,928 మంది, బీసీలు, ఇతరులు 3వేల 177 మందిని ఎంపిక చేసి 11వ స్థానంలో నిలిచింది.

# సినిమా



## తెలుగులో ఆ హీరో అంటే చాలా ఇష్టం.

స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనస్వర రాజన్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ లాంటి గొప్ప సంస్థ చేస్తున్న సినిమాతో తెలుగుకి రావడం అదృష్టంగా భావిస్తున్నాను. నాకు తెలుగు స్పష్టంగా రాదు. అయినప్పటికీ నన్ను ఎంతో సపోర్ట్ చేశారు. నా పట్ల ఎంతో కేర్ తీసుకున్నారు. వారి నిర్మాణంలో నా తొలి తెలుగు సినిమా రావడం ఎంతో ఆనందంగా వుంది అని తెలిపింది. అలాగే తెలుగు డైలాగ్స్ చెప్పడం గురించి మాట్లాడుతూ.. నిజానికి తెలుగు భాష మీద నాకు పెద్ద అవగాహన లేదు. అయితే చాంపియన్ డైరెక్టర్ ప్రదీప్ గారు అలాగే యూనిట్లో అందరూ కూడా నాకు భాష విషయంలో ఎంతగానో సపోర్ట్ చేశారు. వాళ్ల సపోర్ట్ తోనే నేను తెలుగులో డైలాగ్స్ అంత చక్కగా పలకగలిగాను. డైరెక్టర్ గారు ప్రతి పదాన్ని చక్కగా నేర్పేవారు. నేను భాషను పలికిన విధానం ఆడియన్స్ కి కూడా నచ్చుతుందని భావిస్తున్నాను.తెలుగు ప్రేక్షకులు చాలా గొప్ప మనసున్న ఆడియన్స్. నేను వేరే భాషలో చేసిన సినిమాలు చూసి ఎన్నో అద్భుతమైన సందేశాల్ని పంపారు. తెలుగు ఆడియన్స్ ప్రోత్సాహం నాకు ఎంతో బలాన్ని ఇస్తుంది. ఇప్పుడు తెలుగులో చేస్తున్న నా తొలి సినిమా కూడా అంతే గొప్పగా ఆదరిస్తారని నమ్ముతున్నాను. తెలుగు సినిమాలో ప్రతిదీ చాలా గ్రాండ్ గా ఉంటుంది. ఇక్కడ ఫిలిం మేకర్స్, ప్రొడ్యూసర్స్ చాలా సపోర్ట్ గా ఉంటారు. ఒక్కసారి ఇక్కడ పనిచేస్తే మళ్లీమళ్లీ తెలుగు సినిమాలే చేయాలనిపిస్తుంది. ఇక్కడ చాలా పెద్ద కాన్వాస్ లో సినిమాలు తీయడం నాకు చాలా నచ్చింది.ఈ కథ విన్నప్పుడు నాకు చాలా ఎమోషనల్ గా అనిపించింది. ఇలాంటి కథ ప్రేక్షకుల మనసులో ఎప్పటికీ నిలిచిపోతుంది. ఒక మంచి సినిమాకి ఉండాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉన్నాయి. ఇందులో చంద్రకళ పాత్ర ప్రేక్షకుల మనసులో నిలిచిపోతుంది. ఈ కథ విన్నప్పుడు నేను చేసిన చంద్రకళ పాత్ర నాకు ఎంతగానో నచ్చింది. ఆ పాత్ర చేయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఒక ఆడియన్ గా ఇలాంటి సినిమాలు చూడటనికి నేను చాలా ఇష్టపడతాను. అలాగే రోషన్ వెరీ స్వీట్. తను డైలాగ్స్, డ్యాన్స్ లో నాకు చాలా సపోర్ట్ చేశారు. తను స్వీటెస్ట్ కోస్టార్ అని చెప్పుకొచ్చింది. అలాగే ఆమె మాట్లాడుతూ.. నిజానికి నాకు వింటేజ్ పీరియడ్ సినిమాలు చేయడం అంటే చాలా ఇష్టం. ఎందుకంటే మనం రియల్ లైఫ్ లో ఎక్స్పీరియన్స్ చేయలేని ఎలిమెంట్స్ ఇందులో మనం ఎక్స్పీరియన్స్ చేయొచ్చు. ఆ కాలం కాస్ట్యూమ్స్ వేసుకోవచ్చు. చంద్రకళ క్యారెక్టర్ కోసం రెడీ అవ్వడం నాకు ఎంతగానో నచ్చింది అని తెలిపింది. ఇక హైదరాబాద్ ఫుడ్ నచ్చిందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. చాలా నచ్చింది. చాలా స్పైసీగా ఉంటుంది. ఇక్కడ బిర్యాని అంటే నాకు చాలా ఇష్టం.. రామ్ చరణ్ గారు ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. రామ్ చరణ్ గారి మగధీర సినిమా అంటే నాకు చాలా ఇష్టం. ఆ సినిమాని ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. ఇక తెలుగులో అల్లు అర్జున్ గారు చాలా ఇష్టం అని చెప్పుకొచ్చింది.





## దానిమ్మ పండు కంటే ఆకులోనే ఉంది అసలు ఆరోగ్యం..!


ఆయుర్వేదంలో దానిమ్మ ఆకులను అనేక సాధారణ వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. దానిమ్మ ఆకులతో రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. కామెర్లు, విరేచనాలు, కడుపు నొప్పి, నిద్రలేమి వంటి సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఈ ఆకులతో చేసిన కషాయం శరీరంలో కొవ్వు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

దానిమ్మ ఆకులలో ఉండే ప్రయోజనకరమైన యాంటీ బాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు నోటిలో ఉండే బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు నోటి పూతల చికిత్సకు దానిమ్మ ఆకుల రసాన్ని కూడా ఉపయోగించవచ్చు. అంతేకాదు దానిమ్మ ఆకులు నిద్రలేమి సమస్యను తగ్గిస్తుంది. ఈ ఆకులను ఉదయం పరగడుపున మరిగించి తీసుకోవాలి.. లేకపోతే ఈ నీటిని పడుకునే ముందు తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యకు చక్కని పరిష్కారం.

దానిమ్మ ఆకులలో ఉండే ప్రయోజనకరమైన యాంటీ బాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు నోటిలో ఉండే బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు నోటి పూతల చికిత్సకు దానిమ్మ ఆకుల రసాన్ని కూడా ఉపయోగించవచ్చు. అంతేకాదు దానిమ్మ ఆకులు నిద్రలేమి సమస్యను తగ్గిస్తుంది. ఈ ఆకులను ఉదయం పరగడుపున మరిగించి తీసుకోవాలి.. లేకపోతే ఈ నీటిని పడుకునే ముందు తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యకు చక్కని పరిష్కారం.

దానిమ్మ ఆకులను నీటిలో మరిగించి తీసుకోవటం వల్ల ప్రభావంతమైన ఫలితాలు కనిపిస్తాయి. ఇది దగ్గు, జలుబుకి మంచి రెమిడీగా పనిచేస్తుంది. ఈ నీటిని రోజుకు రెండుసార్లు తాగటం వల్ల ఇది దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీ గొంతులోని ఇన్ఫెక్షన్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే, దానిమ్మపండులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. విటమిన్ సి కూడా ఉంటుంది.

దానిమ్మ ఆకుల ఆరోగ్య పరంగా మాత్రమే కాదు.. చర్మ సౌందర్య ప్రకారం కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ముఖంపై మచ్చలు వాటి తాలూకు ఆనవాళ్లు ఉంటే దానిమ్మ ఆకులను దంచి పేస్టును ముఖానికి అప్లై చేయాలి. ఇది కంటి భాగంలో అప్లై చేయకుండా జాగ్రత్తలు తీసుకోండి వెంటనే మచ్చలు తగ్గిపోయే అవకాశం ఎక్కువగా ఉంది.



## వీరికి బెల్లం విషంతో సమానం..

బెల్లంలో సహజమైన పోషకాలు ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, ప్రోటీన్‌తో పాటు ఐరన్, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు లాంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో ఉన్నాయి. బెల్లం కేవలం తీపిని అందించే పదార్థం మాత్రమే కాదు, దీనిని ఒక సూపర్ ఫుడ్‌గా అంటారు. ప్రాసెస్ చేసిన చక్కెరతో పోలిస్తే, బెల్లం సహజమైన తీపిని కలిగి ఉండటం వల్ల శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. మరి అసలు బెల్లాన్ని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచోచ్చా.. లేదా.? సాధారణంగా బెల్లాన్ని ఫ్రిజ్‌లో ఎప్పుడూ పెట్టకూడదు. ఫ్రిజ్‌లో తేమ ఎక్కువగా ఉండటంతో బెల్లం నాణ్యత తగ్గి త్వరగా పాడవుతుంది. అంతేకాకుండా, బూజు పట్టే అవకాశాలు కూడా పెరుగుతాయి.

బెల్లాన్ని వంటగదిలో గాలి రాని కంటైనర్‌లో ఉంచాలి. గాలి, తేమ లోపలికి రాకుండా ఉండేలా చూసుకోవాలి. అలాగే, పొడి, చల్లని ప్రదేశంలో నిల్వ చేయడం ఉత్తమం, తద్వారా బెల్లం ఎక్కువ కాలం తాజాగా ఉంటుంది. బెల్లం ఆరోగ్యానికి అందించే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. ఇది సహజ డీటాక్సిఫైయర్‌గా పనిచేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం లాంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. బెల్లం రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. కాలేయాన్ని శుద్ధి చేయడంలో కూడా తోడ్పడుతుంది. రాత్రి భోజనం తర్వాత కొద్దిగా బెల్లం తినడం చాలా మంచిదని వైద్యులు అంటుంటారు. బెల్లంలో ప్రోటీన్లు, మినరల్స్ ఉండటం వల్ల చక్కెరతో పోలిస్తే కాస్త నెమ్మదిగా జీర్ణం అవుతుంది. తద్వారా రక్తంలోని చక్కెర స్థాయి కాస్త నిదానంగా పెరుగుతుంది.

అయితే, బెల్లం విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. బెల్లం, చక్కెరలో ఉండే క్యాలరీలలో పెద్దగా తేడా ఉండదు. చక్కెరైనా, బెల్లమైనా పరిమితికి మించి తీసుకుంటే అనారోగ్య సమస్యలు వస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. కానీ ఎక్కువ బెల్లం తినడం వల్ల బరువు పెరుగుతుంది. బెల్లం ప్రోటీన్లు, కొవ్వుతో పాటు ఫ్రక్టోస్, గ్లూకోజ్‌తో నిండి ఉంటుంది. 100 గ్రాముల బెల్లం దాదాపు 383 క్యాలరీలు కలిగి ఉంటుంది. కాబట్టి బెల్లం తినే ముందు ఆలోచించాలి. శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు కూడా బెల్లం ఎక్కువగా తినకూడదు. లేదంటే ఈ కండిషన్ ఉన్నవారి ఆరోగ్యం మరింత దెబ్బతింటుంది. రక్తం గడ్డకట్టి గుండె, ఊపిరితిత్తులు, బోన్ మ్యారో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. దంతక్షయం, పిప్పళ్ళు వంటి దంత సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడే వారు సైతం దీనిని అస్సలు తినకూడదు.

## శ్రేయస్ కంటే రాహుల్ పెద్ద తోపా?

టీమ్ ఇండియా సెలెక్టర్ల నిర్ణయాలు కొన్నిసార్లు అభిమానులకే కాదు, ఐపీఎల్ టీమ్ యజమానులకు కూడా అంతుచిక్కడం లేదు. ముఖ్యంగా శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ మధ్య జరుగుతున్న ఈ 'సెలెక్షన్ వార్' ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఐపీఎల్ 2026కి రంగం సిద్ధమవుతున్న వేళ, ఫ్రాంచైజీ యజమానులు సెలెక్టర్లను ఒక సూటి ప్రశ్న అడిగినట్లు తెలుస్తోంది. "శ్రేయస్ అయ్యర్‌ను కాదని, కేఎల్ రాహుల్‌ను మాత్రమే ఎందుకు వెనకేసుకొస్తున్నారు?" అంటూ గట్టిగానే ప్రశ్నించారంట.

శ్రేయస్ అయ్యర్ పట్ల వివక్ష?

గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%)ను ఛాంపియన్‌గా నిలిపిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్. బ్యాటర్‌గా కూడా అతను నిలకడగా రాణిస్తున్నాడు. అయినప్పటికీ, బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి అతన్ని తొలగించడం, అలాగే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతనికి సరైన అవకాశాలు ఇవ్వకపోవడంపై ఫ్రాంచైజీలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.

కేఎల్ రాహుల్‌కు గ్రీన్ సిగ్నల్ ఎందుకు?

మరోవైపు కెఎల్ రాహుల్ ఫామ్, స్ట్రైక్ రేట్ గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉన్నాయి. ఐపీఎల్ ఫ్రాంచైజీల యజమానుల వాదన ప్రకారం.. రాహుల్‌కు జట్టులో వరుస అవకాశాలు ఇస్తూ, అయ్యర్‌ను ఎందుకు పక్కన పెడుతున్నారో సెలెక్టర్లు స్పష్టం చేయాలి. "ఒక ఆటగాడిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారు? ఆ రూల్ అయ్యర్‌కు ఎందుకు వర్తించడం లేదు?" అన్నది వారి ప్రధాన ప్రశ్న.

కెప్టెన్సీ విలువ..

శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో రెండు వేర్వేరు జట్లను (ఢిల్లీ క్యాపిటల్స్, కేకేఆర్) విజయవంతంగా నడిపించి తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నాడు. ఇలాంటి నిరూపితమైన ఆటగాడిని అంతర్జాతీయ స్థాయిలో చిన్నచూపు చూడటం వల్ల వేలంలో అతని విలువపై ప్రభావం పడుతుందని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి.

వేలంలో ప్రభావం..

భారత జట్టులో ఉన్న ప్లేయర్లకు ఐపీఎల్ వేలంలో భారీ క్రేజ్ ఉంటుంది. ఒకవేళ సెలెక్టర్లు ఒక ప్లేయర్‌ను జట్టు నుంచి తప్పిస్తే, అతన్ని తీసుకోవాలా వద్దా అనే సందిగ్ధంలో ఫ్రాంచైజీలు పడతాయి. అందుకే, సెలెక్టర్ల స్పష్టత లేని నిర్ణయాలు తమ వ్యూహాలను దెబ్బతీస్తున్నాయని యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సెలెక్టర్లు ఒకరిని ఫేవరెట్‌గా చూస్తూ, మరొకరిని కావాలనే పక్కన పెడుతున్నారా? అనే అనుమానాలు ఇప్పుడు క్రికెట్ గల్లీల్లో వినిపిస్తున్నాయి. శ్రేయస్ అయ్యర్ లాంటి ప్రతిభావంతుడికి దక్కాల్సిన గౌరవం, అవకాశాల గురించి ఐపీఎల్ యజమానులు గొంతు ఎత్తడం విశేషం. రాబోయే ఐపీఎల్ వేలంలో మరియు తదుపరి సిరీస్‌లలో ఈ ఇద్దరు ప్లేయర్ల భవిష్యత్తు ఎలా ఉంటుందో వేచి చూడాలి.



## నా రికార్డునే బ్రేక్ చేస్తావా?

ఆస్ట్రేలియా స్పిన్ మాంత్రికుడు నాథన్ లైయన్ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. అడిలైడ్ ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో యాషెస్ టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన లైయన్, ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి గ్లెన్ మెక్‌గ్రాత్ (563 వికెట్లు) రికార్డును తుడిచిపెట్టేశాడు.రికార్డు బ్రేకింగ్ స్పెల్..

ఈ మ్యాచ్‌కు ముందు లైయన్ 562 వికెట్లతో ఉన్నాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో మొదట ఓలీ పోప్‌ను అవుట్ చేసి మెక్‌గ్రాత్ రికార్డును సమం చేశాడు. అదే ఓవర్ చివరి బంతికి బెన్ డకెట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి 564వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఆస్ట్రేలియా తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అవతరించాడు.

వార్న్ తర్వాత లైయనే..

ఆస్ట్రేలియా తరపున షేన్ వార్న్ (708 వికెట్లు) అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు లైయన్ రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో లైయన్ ప్రస్తుతం ఆరో స్థానంలో ఉన్నాడు. గ్లెన్ మెక్‌గ్రాత్ తన 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌లో 124 మ్యాచ్‌లు ఆడి, 563 వికెట్లు పడగొట్టాడు. ఈ కాలంలో, అతను 29 ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు పడగొట్టాడు. మెక్‌గ్రాత్ చివరి టెస్ట్ తర్వాత పద్దెనిమిది సంవత్సరాల తర్వాత, నాథన్ లియాన్ ఇప్పుడు తన టెస్ట్ వికెట్ల సంఖ్యను అధిగమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన అడిలైడ్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అతను ఈ ఘనతను సాధించాడు. బెన్ డకెట్‌ను అవుట్ చేయడం ద్వారా లియాన్ తన 564వ టెస్ట్ వికెట్‌ను తీసుకున్నాడు. లియాన్ తన 141 టెస్ట్‌లలో 261వ ఇన్నింగ్స్‌లో మెక్‌గ్రాత్‌ను అధిగమించాడు.

క్యూరేటర్ నుంచి లెజెండ్ వరకు..

విశేషమేమిటంటే, లైయన్ తన క్రికెట్ కెరీర్ ప్రారంభానికి ముందు అడిలైడ్ ఓవల్ మైదానంలోనే పిచ్ క్యూరేటర్‌గా పనిచేశాడు. ఇప్పుడు అదే మైదానంలో ఆస్ట్రేలియా దిగ్గజం రికార్డును అధిగమించడం ఒక సినిమా లెవల్ ట్విస్ట్ అని క్రికెట్ అభిమానులు కొనియాడుతున్నారు.

లైయన్ తన రికార్డును బద్దలు కొట్టిన సమయంలో గ్లెన్ మెక్‌గ్రాత్ కామెంట్రీ బాక్స్‌లో ఉన్నాడు. తన రికార్డు పోయిందని సరదాగా నటిస్తూ, పక్కనే ఉన్న కుర్చీని విసిరేయబోతున్నట్లు మెక్‌గ్రాత్ ఇచ్చిన రియాక్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. తన రికార్డును ఒక స్పిన్నర్ అధిగమించడంపై ఆయన చిరునవ్వుతో హర్షం వ్యక్తం చేశారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..